# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## ప్రవాసీ ప్రజావాణి విజ్ఞప్తుల కేంద్రాన్ని
# ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**గల్ఫ్ కార్మికులకు కష్టమొస్తే ఇక్కడ హైదరాబాద్‌లో చెప్పుకోవచ్చు**

**ప్రవాసులకు, ఎంబసీలకు మధ్య సమన్వయం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వారధిగా పనిచేస్తుంది**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మా జ్యోతిభా పూలే ప్రజాభవన్‌లో ప్రవాసి ప్రజావాణి ప్రత్యేక కౌంటర్‌ను హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు.

2లో...

# రోడ్డున పడ్డ వీఆర్ఏలు

2 లో..



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి అందులో జీవో 81 ద్వారా 55 నుండి 61 సంవత్సరాలు వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో 2,500 కుటుంబాలు రోడ్డున పడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంచల నిర్ణయం తీసుకొని విఆర్ఏలకు ప్రమోషన్ ఇస్తూ ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం కోసం తేది 24.07.2023న రోజున ఇచ్చిన జీవో ఎమ్ఎస్ నం.81 ద్వారా 20,555 మంది వీఆర్ఏలకు సంబంధించి 61 సంవత్సరాల వయస్సులోపు ఉన్న 16,758 మందిని వారి విద్య అర్హత బట్టి ఇతర శాఖలో సర్దుబాటు చేయాలని 61 సంవత్సరాల వయస్సుపైబడిన 3,797 వీఆర్ఏ వారసులకు చనిపోయిన వీఆర్ఏ వారసులకు వారి విద్య అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

**గత ప్రభుత్వం జీవో 81 ద్వారా తొలగింపు 55 నుండి 61 సంవత్సరాల విఆర్ఏలకు తీరని అన్యాయం**

**2,500 మంది విఆర్ఏల వారసుల కుటుంబాలు ఎదురుచూపులు**

**నిరాహార దీక్ష సమయంలో 35 మంది విఆర్ఏలు ఆత్మహత్యలు**

**ఇప్పటికీ ఎలాంటి బెనిఫిట్స్ లేకుండానే 600 మంది విఆర్ఏలు పదవి విరమణ**

**కాంగ్రెస్ ప్రభుత్వం 55 నుండి 61 పూర్వ విఆర్ఏ వారసులకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని వినతి**

**బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసింది**

**కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని వేడుకోలు**

## ప్రైవేట్ ఆసుపత్రులు
# నిబంధనలు పాటించాల్సిందే



2లో...

కరీంనగర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ (డిఆర్ఏ)ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ పై కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు నరేష్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఏ చైర్ పర్సన్‌గా ఉన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఆసుపత్రిలో రిసెప్షన్ సెంటర్ వద్ద వైద్య సేవల వివరాలు, చార్జీలు, వైద్యుల వివరాలతో కూడిన నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

## బతుకమ్మ, దసరా
# ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

2లో...



## పోషకాలు పిల్లలందరికీ అందించేందుకు
# పటిష్ట చర్యలు

**నందన గార్డెన్స్‌లో జిల్లా స్థాయి సమావేశం**

**ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అవసరమైన పోషకాలు పిల్లలందరికీ అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన పోషణ్ మహా 2024 జిల్లా స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పాల్గొన్నారు.




# బతుకమ్మ,దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి...

**ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** బతుకమ్మ,దసరా ఉత్సవాలను గ్రామాల్లో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టరన కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.శనివారం మండలంఒని మహాత్మానగర్ గ్రామంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాభవన్ లో బతుకమ్మ ఏర్పాట్ల పై అన్ని మండలాల తమాసీల్దార్లు,యంపీడీఓలు,ఎంపీఓ లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.తెలంగాణా రాష్ట్రంలో వైభంగా జరుపుకునే పండుగా బతుకమ్మ,దసరా పండుగను గ్రామాల్లో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేనందున మీరే పూర్తి బాద్యతులు తీసుకోని గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రలి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునే స్థలంలో పారిశుద్యం ,లైటింగ్ ఏర్పాట్లు చేయాలని,గ్రామల్లో వీధులన్నీ క్లీన్చ చేసి వీధీ దీపాలు ఏర్పాటు చేయాలని,ప్రజలకు ఎలాంటీ



ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అన్ని మండలాల తహాసీల్దార్లు, యంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# రోడ్డున పడ్డ విఆర్ఏలు

మొదటి పేజి తరువాయి...

2020లో విఆర్వో వ్యవస్థ రద్దుచేసే సమయంలో అప్పటి సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిజాం కాలం నుండి గ్రామాలలో అతి తక్కువ జీతానికి గ్రామ సేవా చేస్తున్న విఆర్ఎలకు ప్రమోషన్లు,55 సంవత్సరాల వయస్సు పై బడిన వృద్ధ విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇచ్చి దళిత కుటుంబాలను ఆదుకుంటాం అని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చారు.మాట ఇచ్చి సంవత్సరం గడిచిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాష్ట్ర విఆర్ఏ జాక్ నిర్ణయంతో సిఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అని విఆర్ఎలకు పేస్కేల్,అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు,55 సంవత్సరాల వయస్సుపైబడిన విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు అనే మూడు డిమాండ్స్ సాధించడమే లక్ష్యంగా 2022లో సమ్మెకు వెళ్లడం జరిగింది.80 రోజులపైబడి చేసిన సమ్మె,35 మంది విఆర్ఎల ఆత్మహత్యల కారణంగా ప్రభుత్వం స్పందించి మంత్రి మండలి సబ్ కమిటీ నిర్ణయంతో 2023లో జీవో 81 విడుదల చేసింది.జీవో 81 ద్వారా మూడవ డిమాండ్ అయిన 55 సంవత్సరాల వయస్సుపైబడిన విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు అనే డిమాండ్ కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం అమలు కాలేక 55 నుండి 61 వయస్సు మద్య గల 2500 దళిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని తెలిసి కూడా స్వలాభం చూసుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి విఆర్ఏ జాక్ నాయకులు తలవంచి 2500 కుటుంబాలను రోడ్డున పడ్డేశారు జీవో 81 ద్వారా 61 సంవత్సరాలకు కట్ ఆఫ్ పెట్టి 55 నుండి 61 వృద్ధ విఆర్ఎలను రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏ జాక్ నాయకులు మోసం చేశారు అని ఇది సారి ఐన నిర్ణయం కాదు అని 55 నుండి 61 విఆర్ఎలు రోడ్డు ఎక్కి నిరసన తెలిపిన గౌరవ హైకోర్టు చెప్పిన గత ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యక్తి గత అభిప్రాయాన్ని తెలుసుకోకుండా హైకోర్టు ఆర్డర్స్ లెక్కచేయకుండా రాత్రికి రాత్రి ఆర్డర్స్ ఇచ్చి ఇతర శాఖలలో సర్దుబాటు చేసింది.గత ప్రభుత్వం చేసిన మూర్ఖత్వపు చర్యతో తరతరాలుగా వెట్టి చాకిరి చేస్తూ ఈ రోజు ఇలా ఉద్యోగం మాకు కాకుండా మా వారసులకు కాకుండా పోవడం సరికాదు అని బాధ పడుతూ రాష్ట్ర విఆర్ఏ జాక్లో పనిచేసిన డి.సాయన్న 60,సిహెచ్ రాజన్న 59 బాధ పడుతూ తీవ్ర అనారోగ్యానికి గురి అయి బాధపడుతూ మరణించారు.వీళ్లే కాకుండా ఇంకా ఎందరో నిజాంబాద్ జిల్లాకు చెందిన విఆర్ఏ తేది 12.12.2023 రోజున రిటర్మెంట్ అయి ఉద్యోగం పోయి రోడ్డున పడ్డాను అనే బాధను తట్టుకోలేక మాదరి ఒడ్డన్న 61 గ్రామం మదన్పల్లి తేది 22.07.2024 రోజున మరణించారు.ఆ బాధను తట్టుకోలేక మరుసటి రోజునే అతని భార్య మరణించడం జరిగింది.సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్కు చెందిన పి.సత్యనారాయణ 61 రిటర్మెంట్ అయినా ఉద్యోగం నా కొడుకు రావాలి అని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చి ఇంటికి వచ్చే మార్గ మద్యలోనే గుండె పోటుతో మరణించారు.సుంకరి దకయ్య కామారెడ్డి జిల్లాకు చెందిన దకయ్య 59 ఎమ్మార్వో ఆఫీస్లో ఓఎస్డిగా ఉద్యోగం చేస్తూ అతి తక్కువ సమయంలో రిటర్మెంట్ కాబోతున్న అనే బాధతో గుండె పోటు వచ్చి 23.08.2024 రోజున చనిపోయాడు.55 నుండి 61 వయస్సు మద్య గల వృద్ధ విఆర్ఎలు గత ప్రభుత్వం జీవో 81 ఇచ్చిన అప్పటి నుండి ఎంతో మనోవేదనకు గురి అవుతు రోజు కెసిఆర్ని,పూర్వ విఆర్ఏ జాక్ నాయకులను తలుచుకుంటున్నారు.ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 600 మంది విఆర్ఎలు నెల జీతం తీసుకోకుండానే ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే అతి తక్కువ సమయంలో 20 రోజులు నెల రోజులలో రిటర్మెంట్ పొంది రోడ్డున పడ్డారు.మరి కొద్ది మంది రిటర్మెంట్ అవుతాము అనే బాధతో ఐడి తీసుకోకుండానే 12 నెలలు నుండి జీతాలు తీసుకోకుండా ఉన్నారు.వారు త్వరలో రిటర్మెంట్ కావడానికి సిద్దంగా ఉన్నారు.కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పును సరిచేసి తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ పొందకుండా రిటర్మెంట్ అవుతున్న 55 నుండి 61 వయస్సు మద్య గల విఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు అని 2500 కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రోడ్డున పడ్డ విఆర్ఎల గుండెకు ఊపిరి నింపాలి అని వృద్ధ విఆర్ఎల తరుపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# ప్రవాసీ ప్రజావాణి విజ్ఞప్తుల కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటి పేజి తరువాయి...

గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడుతున్న వారి సంబంధీకులు,గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతిపత్రాలు సమర్పించారు.ప్రతి మంగళ,శుక్రవారాలలో ఉదయం 10 నుండి మద్యాహ్నం 1 వరకు ప్రవాసీ ప్రజావాణి నిర్వహిస్తారు.మంత్రితో పాటు ఎమ్మెల్సీ టి.జీవన్రెడ్డి,ప్రణాళిక సంఘ వైస్చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి,టిపిసిసి ఎన్నారై సెల్చైర్మన్ అంబాసిడర్ డా.బిఎం వినోద్కుమార్లు గల్ఫ్ బాధిత కుటుంబాల సమస్యలను విన్నారు.టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి గల్ఫ్ కార్మిక కుటుంబాలకు మంత్రి బృందానికి అనుసంధానకర్తగా వ్యవహరించారు.ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్,కాంగ్రెస్ పార్టీ ఎన్నారై విభాగం ప్రతినిధులు సింగిరెడ్డి నరేష్రెడ్డి,నంగి దేవేంధర్రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్రావు,చాంద్పాషా,బొజ్జ అమరేంధర్రెడ్డి,గల్ఫ్ జెఎసి నాయకులు గుగ్గిల్ల రవిగౌడ్,స్వదేశ్ పరికిపండ్ల,తోట ధర్మేంధర్, బషీర్, అహ్మద్ దీకొండ కిరణ్గుయ్య సాయికృష్ణ,బూత్కూరి కాంత,బిఎల్ సురేంద్రనాథ్,పోతుగంటి సాయిందర్,ఎన్నారైలు జబ్బార్,శాంతిప్రియ యాదవ్,జిఎడి ఎన్నారై అధికారులు హరీష్,చిట్టిబాబు,టాంకాం మేనేజర్ షబ్నం,పిఓఇ కార్యాలయ ప్రతినిధి సుధాకర్,రిక్రూటర్స్ ప్రతినిధి చీటి సతీష్రావు,నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్రెడ్డి,అనంతుల శ్యామ్మోహన్,బి.కమలాకర్రావు,సిస్టర్ లిజి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం సిఎం రేవంత్రెడ్డి గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లింపు,గల్ఫ్ కార్మికుల





స్థితిగతుల అధ్యయనానికి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు,ప్రజాభవన్లో ప్రజావాణి కౌంటర్ ఏర్పాటు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఎమ్మెల్యే,ఎంపిలందరం కలిసి ఎన్నారై పాలసీ రూపకల్పనకు అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేస్తామని,నా నియోజకవర్గం హుస్నాబాద్లో జాబ్ మేళా నిర్వహిస్తే 9 వేల మంది హాజరయ్యారని,స్థానికంగా ఉపాధి కల్పించడం అవసరమని అన్నారు.మోసాలకు పాల్పడే ఏజెంట్లపై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు.ఆరు అరబ్ గల్ఫ్ దేశాలు,మలేసియాతో సహా 18 ఈసిఆర్ దేశాలలో పనిచేసే తెలంగాణ ప్రవాసీ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి ప్రభాకర్ అన్నారు.గత పదేళ్లలో మన గల్ఫ్ కార్మికులు ఒక లక్షా 20 వేల కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని తెలంగాణకు పంపి మన ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారని ఎమ్మెల్సీ టి.జీవన్రెడ్డి అన్నారు.గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు.సిఎం రేవంత్రెడ్డి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సెప్టెంబర్ 17లోగా జీవో విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని సంఘ ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి,టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా.బిఎం వినోద్కుమార్ల అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాల కార్యక్రమాల వలన చాలా మంది ఎమ్మెల్యేలు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు.



# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాల్సిందే

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా డీఆర్ఏ చైర్ పర్సన్గా ఉన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఆసుపత్రిలో రిసెప్షన్ సెంటర్ వద్ద వైద్య సేవల వివరాలు, చార్జీలు, వైద్యుల వివరాలతో కూడిన నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య మహిళ పథకం గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. కనీస సౌకర్యాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఐదు బెడ్ల కంటే ఎక్కువ ఉన్న ప్రతి ఆసుపత్రి విధిగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 50 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలకు అగ్నిమాపక శాఖ నుంచి ఎన్ఓసి తీసుకోవాలన్నారు. పాత ఆస్పత్రులు నిర్వాహకులు ఆరు నెలల్లోగా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను మున్సిపాలిటీకి అందించే వ్యర్థాలతో కలువవద్దని సూచించారు. అన్ని పత్రాలు తీసుకున్న ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఏ కన్వీనర్, డీఎంహెచ్వో సుజాత, నగరపాలిక కమీషనర్ చాహత్ బాజ్పాయ్, ట్రెయినీ ఐఏఎస్ అజయ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పోషకాలు పిల్లలందరికీ అందించేందుకు పటిష్ట చర్యలు

మొదటి పేజి తరువాయి...



పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా నందన్ గార్డెన్స్లో నిర్వహించిన గర్భిణులకు శ్రీమంతం, పసి పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యూలర్గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని అన్నారు. ప్రతి రోజూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బోధన జరగాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనం నిర్మించేలా అనువైన స్థలం గుర్తించి కేటాయించాలని జిల్లా కలెక్టర్ను కోరున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు కే.రేవతి, పెద్దపల్లిమార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# అంగన్వాడీ కేంద్రాలతోనే చిన్నారులకు మనోవికాసం అభివృద్ధి

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



ఆటపాటలతో ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసాం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్యండీ కాలనీలోని మహిళా ప్రాంగణం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్కు దీటుగా అంగన్వాడీల్లో చక్కటి భోదన ఉంటుందని, ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అదునాతనమైన స్కానింగ్ యంత్రాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గర్భిణీల యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి ఆరోగ్యకార్యకర్త, అంగన్వాడీ, ఏఎన్యం సిబ్బందికి ఎక్కువ అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీకావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళా పరీక్షలు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మండల వైద్యాధికారి ప్రణవ్, సీడిపీఓ శ్రీమతి, తహాసీల్దర్ ఎంపీడీఓ, ఎంపీఓ తదితరులుపాల్గోన్నారు

# గోదావరిలో గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మర గాలింపు చర్యలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



తన స్నేహితులతో గురువారం గోదావరిలో స్నానానికి వెళ్లి గల్లంతైన సుదర్శి బాలరాజు కోసం గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ ఆధ్వర్యంలో టూటౌన్ పోలీసులు ముమ్మర గాలింపు చర్యలను చేపడుతున్నారు. శనివారం స్థానిక సమ్మక్క గద్దెల వద్ద గోదావరిలో గజ ఈతగాళ్లతో గల్లంతైన వ్యక్తి కోసం వెతికించారు. ప్రత్యేకంగా తెప్పించిన బోట్తో కూడా గోదావరి బ్రిడ్జి వద్ద నుంచి సుందిళ్ల బ్యారేజ్ వరకు బంధువులతో కలిసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ఎంతకు జాడ తెలియలేదు. అయితే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటి ప్రవాహం విడుదల చేయడం వల్ల ఆ ప్రవాహంలో ఇంకా ముందుకు వెళ్లి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది సహాయం కూడా తీసుకొని విస్తృతంగా గాలింపు చేపడుతున్నారు. అంతేగాకుండా గోదావరి నది పరివాహక ప్రాంత సమీప పోలీస్ స్టేషన్లకు కూడా సమాచారం ఇచ్చామని, ఏదైనా గుర్తు తెలియని మృతదేహం కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరామని గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద రావు తెలిపారు. ఇక్కడ ఎస్ఐలు వెంకటేశ్వర్, ఫరీద్, కానిస్టేబుల్స్ కృష్ణా రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, భార్గవ్, రవి, రాజేందర్, రాజయ్య, కిరణ్, కనకయ్య, రాజ్కుమార్లు, ఫైర్ ఆఫీసర్ లక్ష్మినారాయణ, సిబ్బంది, గజ ఈతగాళ్లు ఉన్నారు.

# హిందువుల ఐక్యత పెరిగినప్పుడే దేవాలయాలు బాగుంటాయి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

హిందువుల ఐక్యత పెరిగినప్పుడే మన దేవాలయాలు బాగుంటాయని, వాటిని మనం కాపాడుకుంటామని పెద్దపల్లి జిల్లా పురోహిత సంఘం అధ్యక్షులు కొండపాక శ్రీనివాస్ అన్నారు. సాక్షాత్తు కలియుగ దైవమైన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ అపవిత్రము చేసిన వారిని శిక్షించాలని ఒక రోజు ధర్మ దీక్ష కార్యక్రమం పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురోహితులు శ్రీనివాస్, శ్రావణ్ శర్మ, రమేష్ శర్మ, శంకర్ శర్మ, పురోహితులు హాజరై దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులలో ఐక్యత పెరిగితే దేవాలయాల్లో ఎలాంటి మోసాలు జరగవని, అందుకనే మనమందరం ఐక్యతగా ఉండాలని, ఈ రోజు తిరుమల లడ్డూ అపవిత్రంపై తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా సుల్తానాబాద్ పట్టణంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఒక రోజు ధర్మ దీక్ష కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన వారు ఎంతటి వారైనా దోషులను తక్షణమే కఠినంగా



శిక్షించాలని, ఇలాంటి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ, డైరెక్టర్ ముస్త్యాల రాధారవీందర్, రవీందర్, కుమార్, రాచూరి ప్రవీణ్, ఎనగందుల సతీష్, సందీప్, ప్రసాద్, శంకర్, శ్రీనివాస్, జనార్ధన్, సర్వేష్, రమేష్

# అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమం ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. రోడ్డు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, తెలంగాణ స్టేట్ ఎడ్యూకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద మన జిల్లాలో చేపట్టిన పనుల, వాటి పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో చివరి దశకు చేరుకున్న అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పి స్తూ వాటిని పూర్తి చేసి, ప్రజలకు త్వరి తగతిన అందు బాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో టి ఎస్ ఈడబ్ల్యూఐసి



ఈఈ అనిత, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, ఈఈ ఆర్అండ్బి భావ్సింగ్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ఛలో కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని గూడేటి రెడ్డి సంఘ భవనంలో శనివారం నిర్వహించిన రైతు సమావేశంలో రాష్ట్ర రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలని, వాన కాలం సీజన్ ముగుస్తున్న ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదన్నారు. ప్రతతి సీజన్కి 7500 ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, అలాగే వడ్లకు బోనస్ 500 ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న రకాల వరి ధాన్యానికి ఇస్తామనడం సరికాదని ప్రభుత్వం కొనుగోలు చేసే దొడ్డు వరి ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో అన్నిటినీ అమలు చేయాలని వచ్చే నెల 4న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీలకి అతీతంగా ప్రతి ఒక్క రైతు రావాలని కోరారు. అలాగే ఇబ్రహీంపట్నం మండల రైతు వేదిక అధ్యక్షులుగా ఆకుల అనిల్ నియమించారు. ఈ కార్యక్రంలో రైతు నాయకులు ఏలేటి చిన్నారెడ్డి, నెమురి సత్యనారాయణ, తీగల శ్రీధర్ రెడ్డి, ఎలాల దశరథ్ రెడ్డి, నాంపల్లి రమేష్, బద్దం గోపి, రెబ్బటీ రాజేందర్, సుంకేం రాజశేఖర్, పడాల రాజేందర్, జిల్లాల పవన్, సరసం ప్రసాద్, బద్దం రాజేశ్వర్ రెడ్డి, మారుపాక రమేష్, పుస్తెం మహేందర్ రైతులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# గుండెపోటుతో అంగన్వాడీ టీచర్ మృతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



విధుల్లో భాగంగా మీటింగ్కు వెళ్లి తిరుగు ప్రయాణంలో గుండెపోటుతో అంగన్వాడీ టీచర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ శంకరమ్మ డ్యూటీలో భాగంగా మీటింగ్కు వెళ్లి తిరుగు ప్రయాణంలో గుండె పోటుతో మృతి చెందగా, మృతి విషయాన్ని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్ఛార్జి కేకే మహేందర్ రెడ్డికి గ్రామస్తులు తెలిపారు. దీంతో మృతురాలి కుటుంబానికి తక్షణ సహాయంగా ప్రభుత్వ పరంగా రూ.50వేలు మంజూరు చేయించగా, డిడబ్ల్యూఎస్ అధికారి లక్ష్మిరాజ్యం, అధికారులు భౌతిక ఖాయాన్ని సందర్శించి, ప్రభుత్వ సహాయాన్ని అందించారు. ప్రభుత్వం సహాయం అందిచిన వారిలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల మమత, ట్రెజరర్ కొండికొప్పుల పద్మ, టి హబ్ కో ఆర్డినేటర్ రోజా, ప్రాజెక్ట్ ఎసిడిపిఓ జ్యోతి, సూపర్ వైజర్ సుస్మిత, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

# రోకలిబండతో భర్తను చంపి పోలీసులకు లొంగిపోయిన భార్య

మానకొండూర్, ప్రభాతవార్త :

భర్త మధ్యానికి బానిసై, భార్యను పెట్టే చిత్రహింసలు భరించలేక చివరికీ ఆగ్రహానికి గురైన భార్య రోకలి బండతో భర్త తలపై చితకబాదడంతో భర్త మోటం పోచయ్య(50)అనే వ్యక్తి మృతిచెందిన సంఘటన మానకొండూర్ మండల కేంద్రంలోని రాజీవ్నగర్ కాలనీలో శుక్రవారం రాత్రిచోటు చేసుకుంది. మానకొండూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రాజీవ్నగర్(బుడగజంగాల కాలనీకి)చెందిన మోటం పోచయ్య భార్య సమ్మక్క కూలిపని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇద్దరు భార్య భర్తల మధ్య గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో గొడవలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి మోటం పోచయ్య మధ్యం మత్తులో తన భార్య సమ్మక్కపై దాడి చేయగా, భార్య సమ్మక్క రోకలి బండతో భర్త పోచయ్యపై తలపై దాడి చేయగా పోచయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతిచెందిన విషయం తెలుసుకున్న భార్య సమ్మక్క అతి సమీపంలోనే ఉన్న మానకొండూర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి తన భర్తను నేనే చంపానని పోలీసులకు చెప్పి రాత్రి లొంగిపోవడంతో ఒక్కసారిగా పోలీసులు అవాక్కయ్యారు. సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని భర్త మృతికి కారణమైన భార్య సమ్మక్కను అరెస్టు చేసినట్లు మానకొండూర్ సీఐ స్వామి శనివారం తెలిపారు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# వరుసగా రెండు రోజుల్లో రెండు విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లెడలో గుర్తు తెలియని వ్యక్తులు మొన్న రాత్రి కృష్ణుడు విగ్రహం ధ్వంసం చేయగా గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మళ్లీ అదే తరహాలో నిన్న రాత్రి గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ గుడిలో ప్రతిష్టించిన భీమన్న విగ్రహం యొక్క గద్దెను ధ్వంసం చేసి పక్కకు తీసివేసిన గుర్తు తెలియని దుండగులు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరుకొని విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్నా కార్యక్రమం చేపట్టబోతుండగా జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ గ్రామస్తులకు నచ్చజెప్పి నిందితులను గుర్తించి కఠిన చర్యలు చేపడతానని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు.

# ఓపెన్ అయిన ఎల్ యం డీ రెండు గేట్లు

తిమ్మాపూర్ ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యండీ రిజర్వాయర్ కు ఎగువ మిడ్ మానేరు నుండి వరద నీళ్లు వస్తున్న దృశ్య శనివారం సాయంత్రం ఎల్ యం డీ రెండు వరద గేట్లను ఒకటిన్నర ఫీట్ల మేరకు ఎత్తి దిగువ మనేరు వాగులోకి నీటినివిడుదల ఛేశారు. ఈ రెండు గేట్ల ద్వారా సుమారు 5000 వేల క్యూసెక్కుల నీటిని వదిలినట్లుగా అధికారులు తెలిపారు.

# జగిత్యాల జిల్లాలో హైడ్రా తరహా చట్టం తేవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయంతో తీసుకువచ్చిన హైడ్రా తరహా చట్టం జగిత్యాల జిల్లాలో అమలు చేయాలని, అనేక చెరువులు, కుంటలు అన్యాక్రాంతం అవుతూ కబ్జాదారుల కబంధ హస్తల్లో బందీగా మారాయని వాటిని కాపాడాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎమె మ్మెల్సీ జీవన్‌రెడ్డిలను కోరినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు. శనివారం టీజీఎస్ జేపీసీ, కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను క్యాంపు కార్యాలయంలో ఎమె మ్మెల్సీ జీవన్‌రెడ్డి కలిసి పలు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కోరుట్లలోని మద్దుల చెరువు, తాళ్ల చెరువు, కంచెరకుంట, గొలుసుకట్టు కాలువలు, శిఖం భూములు, బఫార్ జోన్ల స్థలాలు, వాగు పరివాహక ప్రాంతాలు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించాలని, హద్దులు నిర్ణయించి కాపాడాలని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, బట్టు సుదర్శన్, షాహెద్ మహ్మద్‌షేక్, రాజేష్ , ముక్రం, అక్రమ్




## సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన


కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధుల నుండి 15 లక్షల విలువ గల నూతన సిసి రోడ్లు నిర్మాణ పనులను మండలంలోని పైడిమడుగు గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్ పీఏసీఎస్ చైర్మెన్ జగన్‌మోహన్‌రావు,గడికొప్పుల గోపాల్,సంజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో తృతీయ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలు "ఆవిష్కార్ 2024" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ కళాశాలల చైర్మెన్, కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియఅంజయ్యగౌడ్, మాస్ట్రో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ.బారీ, రామకృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సకినాల రాజు, డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ హైస్కూల్‌లో విద్యార్థుల అపూర్వ సహాయం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులంతా కలిసి గోదావరిఖనిలో ఉన్న ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ అనాథశ్రమం, ఎడ్యూకేషనల్ సొసైటీలో చదువుతున్న విద్యార్థుల కొరకు తమ వంతుగా రూ. 41వేల 203 ఆర్థిక సహాయంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనాబారీ, చైర్మెన్ ఎంఏ.హాది చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎంఏ.బారీ మాట్లాడుతూ సాటి మనుషులపై ప్రేమ చూపడం , ఆపత్కాలంలో ఆదుకోవడ అనేది మనిషిలోని మానవత్వానికి ప్రతిరూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పా ండెంట్ ఎంఏ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనాబారీ, చైర్మెన్ ఎంఏ.హాది, అనాథశ్రమ యాజమాని రమణమ్మ, గాయత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన మ్యాకల ఆశన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను,మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తాటికొండ విష్ణు భార్య సత్తమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శనివారం పరామర్శించారు. అయన వెంట దారిశెట్టి రాజేష్‌చీటి వెంకట్రావ్,జగన్‌మోహన్‌రావు,గడికొప్పుల గోపాల్,పిడుగు సంధయ్య, పలువురు ఉన్నారు.

## శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో స్వచ్ఛతా హి సేవా

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశా లలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను, తడి, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని వివరించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 150మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలు ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చు అని పిల్లలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, మాతాజీలు, ప్రభంధకారిని సభ్యులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబర్ 4న ఛలో కలెక్టరేట్

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ, కథలాపూర్, భూషణ్‌రావుపేట్, చింతకుంట,



తాండ్రియాల గ్రామాల్లో రైతు ఐక్యవేదిక నాయకులు పర్యటనలు చేశారు. అక్టోబర్ 4న జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి కుటుంబంలోని రైతులందరూ వచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐక్యవేదిక నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి రూ.5వందల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, తురగ శ్రీధర్‌రెడ్డి, నారాయణ, సంజీవరెడ్డి, గంగారెడ్డి, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే మట్టితో మొక్కల పెంపకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రాథమిక పాఠశాల గడి కోరుట్ల పాఠశాల విద్యార్థులచే



మట్టితో మొక్కల పెంపకం ఎలా అనే కార్యక్రమాన్ని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పన్నెండు వేల మొక్కలు మట్టి, మొక్కల విత్తనాలు, వేప, సదుగులు, చింత, జమ, నెరవండ్లు, మోసంబి గింజలు కలిపి విద్యార్థులచే తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమె మ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ [illegible], ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, నాయకులు దారిశెట్టి రాజేష్, మాధురి, భాగ్యలక్ష్మీ, మధురిమ, లక్ష్మీ, వాని, రోజారాణి, జగన్, రాజేంద్రప్రసాద్, అశోక్, సునీల్, శ్రీ కాంత్, ఉపాధ్యాయులు పూర్ణచందర్, సురేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధి నివారణకు చర్యలు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశువైద్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.ఎల్ మనోహర్ పేర్కొన్నారు. మెటుపల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా శనివారం ఉచిత యాంటీ రేబీస్ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.ఎల్. మనోహర్ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కలకు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్య అధికారిని డాక్టర్ మనీషా పటేల్ తెలిపారు. తదనంతరం మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస పోటీలు, విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి కుక్కల ద్వారా వచ్చే రేబీస్ వ్యాధి నివారణ గురించి, కుక్క కరిచిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, టీకా ప్రాముఖ్యత గురించి జిల్లా పశు వైద్యాధికారి మనోహర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్, పశువైద్య సిబ్బంది మురళి, రమ, చిరంజన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందికి అవగాహన చేపట్టారు. అనంతరం బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జీవన శైలిలో మార్పుల ద్వారా గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ 45 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయడం ద్వారా ఉప్పు వాడకం తగ్గించుకోవడం, మానసిక ఒత్తిడిని యోగ, ధ్యానం, సానుకూల ధృక్పథం అలవరుచుకోవడం ద్వారా, మంచి ఆహారపు అలవాట్లు పాటించడం, చెడు వ్యసనాలైన పొగాకు నమలడం, ధూమపానం, మత్తు పదార్థాలు సేవించకుండా ఉండటం లాంటివి పాటిస్తే గుండె ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎన్‌సిడి డాక్టర్ ఆర్.రాజమౌళి, పిఓ ఎన్‌టిఇపి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, పిఓ ఎన్‌సివిబిడిసి బి.శ్రీరాములు, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ అభినయ్, డిపిఓ ఎన్‌హెచ్‌ఎం రాజేందర్, హెల్త్ ఎడ్యూకేటర్ మధుసూదన్ తదితరులున్నారు.

## రైతులు భూ సమస్యలు ఉంటే నూరుగా తహసీల్దార్‌ను సంప్రదించాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని స్థానిక తహసీల్దార్ ఎండి వకీల్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ఎండి వకీల్ మీడియా శనివారం సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు,ప్రజలు,విద్యార్థులకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పారదర్శకంగా ఆలస్యం లేకుండా సత్వరగా సేవలందిస్తామన్నారు. భూ సమస్యలు ఉంటే రైతులు దళారులను నమ్మకుండా నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. భూ సమస్యలేని మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్,ఆర్ఐలు రాజేందర్,ఎండడి అజీమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా మారిన వంతెన పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## తక్షణ మరమత్తులకు అధికారులకు ఆదేశాలు

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని రోళ్లవాగు మెయిన్ కెనాల్ వంతెన కింది బేస్‌మెంట్ తొలగిపోయి కుంగిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధికారులు నాయకులతో కెనాల్ వంతెన పరిశీలించి ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. స్పందించిన అధికారులు సోమవారం లోపు పనులు ప్రారంభించి మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గత ప్రభుత్వం కెనాల్ ఆయకట్టుల పునమరమ్మత్తుల పనులను చేపట్టలేదని అందుకే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జిపై నుండి కమ్మునూర్ బ్రిడ్జి నిర్మాణం జరిగి రహదారి లింక్ కలవడంతోని భారీ వాహనాల సంఖ్య పెరగడంతోని బ్రిడ్జి కుంగి ప్రమాదకరంగా మారిందని అన్నారు. అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ డైవర్ట్ చేయాలని సూచించానని తెలిపారు. సోమవారం మరమ్మత్తులు పనులు ప్రారంభమవుతాయని గత ప్రభుత్వం రైతు కమిటీలను నిర్వీర్యం చేశాయని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతు కమిటీల ద్వారా కెనాల్ నిర్మాణాలు చేపట్టాలి అని ప్రభుత్వానికి సూచిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెర్పురి సుభాష్‌యాదవ్, ఉపాధ్యక్షులు జోగిరెడ్డి, సారంగాపూర్ మండల అధ్యక్షులు రామచంద్రరెడ్డి, ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్‌యాదవ్, మాజీ ఎంపిపి మసర్తి రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, మాజీ ఎంపిటిసి మల్లీశ్వరి, తిరుపతి, సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్, బాదినపల్లి శంకర్, యూత్‌కాంగ్రెస్ నాయకులు అభిలాష్ యాదవ్, కొల్వాయి సింగిల్ విండో చైర్మన్ మాజీ వైస్ ఎంపిపి బల్మూరి లక్ష్మణరావు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ అస్తిత్వానికి నిదర్శనం



## జిల్లా జడ్జి నీలిమ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లా స్థానిక ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, సాంస్కృతిక శాఖ ఎన్ఎస్ఎస్ ఎన్సిసిల ఆధ్వర్యంలో నిర్వహించిన జరిగిన ముందుస్తు బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి, బతుకమ్మ గూర్చి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మన సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ అద్దం పడుతుంది. నేటి యువత బతుకమ్మను గూర్చి తెలుసుకోవాలి, బతుకమ్మలో ఉపయోగించే పూలను అందంగా పేర్చినట్లుగా కష్టపడి ప్రతి విద్యార్థి తన జీవితాన్ని అందంగా నిర్మించుకోవాలని జగిత్యాల జిల్లా జెడ్జి జస్టీస్ నీలిమ తెలిపారు. నేటి యువత సోషల్ మీడియా సెల్‌ఫోన్లలో ఎక్కువ సమయం వృదా చేయకుండా చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని, వారు గర్వించే విధంగా విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్నటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అచార్య అరిగెల అశోక్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి బతుకమ్మ తెలంగాణలో జరుపుకునే ఒక విశిష్టమైన పండుగని ఆడబిడ్డకు విలువలను గూర్చి తెలుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కందుకూరి శ్రీనివాస్, ఎన్సీసి అధికారి లెఫ్టినెంట్ పి. రాజు, అధ్యాపకులు సురేందర్, సాయి మధుకర్, గోవర్ధన్, రామ చంద్రం, రజిత, సుప్రియ, ప్రతిభ కవిత, స్వప్న, ఎన్సీసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్యాడెట్లు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద చిన్నారులకు అండగా నిలుస్తున్న ఓగుల అజయ్

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్ అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలబడుతూ ఆపద్భాంధవుడుగా మారుతున్నాడు. వివరాల్లోకి వెళితే ఇటీవల పొలాస దగ్గర జరిగిన యాక్సిడెంట్‌లో అక్కను తాతయ్యను కోల్పోయిన చిన్నారి నారాయణ మల్లికార్జున్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడని చికిత్సకు చాలా పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని అంత ఖర్చు పెట్టలేని తన కుటుంబం తన వివరాలతో సోషల్ మీడియాలో తెలిపిన మిత్రులు పోస్ట్ చేయడంతో చూసి అజయ్ స్పందించి తక్షణ సహాయంగా పదివేల రూపాయలు ఆన్‌లైన్ ద్వారా పంపించారు. అంతే కాకుండా చల్‌గల్ గ్రామానికి చెందిన శేఖర్ రాధాల కొడుకు ఉమ్మనీరు మింగి చాలా ఇబ్బంది పరిస్థితుల్లో అనారోగ్యంతో జగిత్యాల సాయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ చాలా పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని అంత ఖర్చులేని బాధపడుతున్న కుటుంబ సభ్యుల బాధను చూసి రాజేష్ అనే మిత్రుడు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు చూసి తక్షణ సహాయంగా 10 వేలు ఆన్‌లైన్ ద్వారా పంపించారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటూ పేదవారికి అండగా నిలుస్తున్న అజయ్‌ను తన తోటి మిత్రులు మండల ప్రజలు యువత అభినందిస్తున్నారు. తను చేసే సేవలతో బీర్‌పూర్ మండలానికి తుంగూర్ గ్రామానికి జిల్లా స్థాయిలోనే ఒక మంచి గుర్తింపు తీసుకొస్తున్నాడని అభినందనలు తెలిపారు.

# చిన్న వయస్సులోనే మరణానికి ఎదురెళ్లిన భగత్‌సింగ్ జయంతి వేడుకలు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్‌లో శనివారం రోజున నిత్య జనగణమన జాబితాపూర్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా జాబితాపూర్ మెయిన్‌రోడ్డు నాలుగు సింహాల విగ్రహాల వద్దఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. మనుషులను చంపగలరేమో కానీ వారి ఆదర్శాలను చంపలేరు నినాదంతో బ్రిటీషర్లపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయస్సులోనే ఉరికొయ్యను ముద్దాడిన వీరుడు అని భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. చర్లపల్లి మల్లేశంగౌడ్, నిర్వాహకులు లక్కం సంజీవ్, గోస్కుల మహేష్, చిత్తారి శ్రీనివాస్, గొల్లపల్లి సత్యంగౌడ్, పరుమల మల్లేశం, సట్టా శేఖర్, ఒర్సు తిరుపతి, మోటూరు మహేష్, కొక్కు రాజేష్, గర్వందుల తిరుపతి, బుర్ర చందు, పరమల కొమురవెల్లి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి, ఇబ్రహీంనగర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు వెళుతున్న పిల్లలకు గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. నరేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎత్తుకు తగ్గ బరువు వయస్సుకు తగ్గ బరువు లేని పిల్లలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో వీరలక్ష్మి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వయస్సు ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు తరచుగా అనారోగ్యాలకు గురి అవుతారని వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రతి 15 రోజులకు ఒకసారి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువులు ఎత్తులు తూయించి వారికి బాలామృతం ఫ్లస్ అందజేయాలని టీచర్లను ఆదేశించారు. టీచర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## దుర్గ నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండల రూరల్ గ్రామం అంతర్గాంలో నవశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో శెట్టి శ్రీనివాస్, నక్కా రవీందర్‌రెడ్డి, సర్పంచ్ నారాయణ్, శెట్టి సంతోష్, భిక్షపతి నారాయణ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించే పిల్లలు శిక్షార్హులే

-జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



వయోవృద్ధులైన కన్నతల్లి దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే అని విస్మరిస్తే శిక్షార్హులేనని చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధ ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్‌లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్లను, కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఎడ్ల సర్వమ్మ, గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన పొడేటి ఎల్లవ్వ, జగిత్యాల పట్టణంలో పోచమ్మ వాడకు చెందిన బోరే గంగారాం, గణేష్‌నగర్‌కు చెందిన కట్ట లక్ష్మిలను ఫిర్యాదులపై ఆర్డీవో విచారణ జరిపారు. తమ కుమారులనుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆ వృద్ధుల తరపున సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు కోడళ్లకు కౌన్సిలింగ్ చేశారు. సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొడుకులకు, కోడళ్లను హెచ్చరించారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయం, ఏవో తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కౌన్సిలింగ్ ప్రతినిధులు, గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్‌రావు, సీనియర్ సహాయకులు పద్మజ, తదితరులున్నారు.

## ఐఈఆర్‌పిల సమస్యల పరిష్కారానికి కృషి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనంద్‌రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి తెలిపారు. పిఆర్‌టియు టిఎస్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఈఆర్‌పి పోస్టులు రెగ్యూలర్ అయ్యే విధంగా కృషి చేస్తామని ఐఆర్పిల అంతర్ జిల్లాల జరిపే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాజభాను గంగారాం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ కవర్లు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### కమిషనర్ మోహన్

**మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**

మెట్‌పల్లి ము న్సిపల్ కమిష నర్ టి.మోహన్ ఆదేశా లతో శనివారం పట్టణంలో ఉన్న టిఫిన్ సెంటర్లపై దాడులు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని 3000 జరిమానా విధించడం అయినది. కమిషనర్ మాట్లాడుతూ టిఫిన్ సెంటర్లలో పార్సల్ కట్టేప్పుడు చట్నీని ప్లాస్టిక్ కవర్లో కడితే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు. మిగిలిపోయియిన చట్నీని ఫ్రిజ్లో పెట్టి తిరిగి మరుసటి రోజు వాడకూడదని సూచించారు. టిఫిన్ సెంటర్లో కిచెన్ రూమ్ పరిశుభ్రంగా ఉండాలని ఈ రోజు వాడిన నూనె మరుసటి రోజు వాడకూడదని తెలిపినారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు. ప్లాస్టిక్ కవర్ వాడుతున్నందున జరిమానా విధించడం జరిగిందని చట్నీ కొరకు ప్లాస్టిక్ కవర్ వాడవద్దని టిఫిన్ బాక్స్ తెచ్చుకోవాలని ప్రజలకు విన్నవించాలని తెలిపారు.



ప్లాస్టిక్ కవర్స్ వాడిన, అపరిశుభ్రంగా ఉన్నచో రోజువారి దాడులు నిర్వహించి జరిమానా విధించబడునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్ పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా పట్టణ అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి పార్టీల కతీతంగా అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన శనివారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను సభాముఖంగా తెలియచేయగా పట్టణములో కుక్కల బెడద ఎక్కువ ఉందని నివారణ మార్గం చూడాలని, మిషన్ భగీరథ పనులు వల్ల పట్టణంలో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని కౌన్సిల్ సభ్యులు సమావేశంలో విన్నవించారు. అలాగే పట్టణ ప్రజలకు నూతనంగా మిషన్ భగీరథ కనెక్షన్లు ఇవ్వాలని డిపో వద్ద హైమాస్ లైట్లు వెలగడం లేదని మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యుల సమావేశం దృష్టికి తీసుకు



వచ్చిన సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హామీ ఇచ్చారు. పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అవస రమైన నిధులు సమకూర్చేందుకు ఎంపి అరవింద్‌తో చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాగా సమావేశంలో 22 అంశాలపై తీర్మానం చేయగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ మోహన్, వైస్ ఛైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు, మున్సిపల్, వైద్యశాఖ, ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మండల స్థాయి పోషణ మాసోత్సవం

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోషణ మాసోత్సవం చౌలమద్ది గ్రామంలో శనివారం పోషణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పోషకాహార ప్రాముఖ్యతను, సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పిల్లలతో ప్రీస్కూల్ కార్యక్రమాన్ని చేయించడంతో పాటు, పోషకాహార ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అలాగే గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడీవో రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ షమీం సుల్తానా, ఐకెపి సిబ్బంది ఆరోగ్య సిబ్బంది అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునీలకు సన్మానం

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామ ఎంపీపీ ఎస్ పాఠశాలలో పనిచేసి ప్రమోషన్లతో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు మంజుల భవానీ లను శనివారం ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ కలువల శంకర్ విమలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యను అందించి బదిలీపై వెళ్లడం బాధాకంర అన్నారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ పంచాయతీ సానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల వైధ్యాధికారి సంపత్‌రెడ్డి, ఎంపిఓ అనిల్‌రెడ్డి, వైద్య సిబ్బందితో పాటు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కాజా ముజీబోద్దిన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అండర్ 17 కబడ్డీ, అండర్ 14 ఖోఖో పోటీలో జిల్లా స్థాయికి ఎంపిక


**జూలపల్లి, ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినీలు అండర్ 17 కబడ్డీ పోటీలో ఎన్.సాత్విక, అండర్ 14 ఖోఖో పోటీలో పి.హర్షిత, అండర్ 17 లాంగ్ జంప్ పోటీలో ఎ.సంజన, అండర్ 14 లో 200 మీటర్స్ పరుగు పందెం పోటీలో సిహెచ్.మనస్విని, అస్మిత జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల బృందం పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ జయంతి

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**




కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కార్యదర్శి భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) సురేష్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117 వ జయంతి వేడుకలను శనివారం ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేశారు ఘనంగా అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం 24 సంవత్సరాల వయస్సులోనే బ్రిటిష్ ప్రభుత్వంపై బాంబు దాడి చేసి అందులో అరెస్టై ఉరుకంబాన్ని ముద్దాడాడున్నారు. భవిష్యత్ తరాలకు ఆయనను ఆదర్శంగా తీసుకొని పోరాట పటిమానమన్నారు. ఉద్యమాల పోరాట నిప్పు కణిక భగత్‌సింగ్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అఖిల్ నరేష్, సాగర్, సంపత్, రాజు, ఆకాష్, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

# లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం

**మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**



న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా మెట్‌పల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు 61 మరియు ఎం.సి.డి.వి.సి. కేసులు 7, చెక్ బౌన్స్ కేసులో 4 పిఎల్‌సి బ్యాంకుకి సంబంధించిన కేసులు 42, సివిల్ కేసులు 8, డ్రంక్ అండ్ డ్రైవ్ 316 కేసులు పరిష్కారమైనట్లు న్యాయమూర్తి ఎన్.అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మరియు ఉపాధ్యక్షుడు రాంబాబు ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ లోకాదళత్ సభ్యులు వెంకటస్వామి, శంకర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, ఏజిపి హఫీజ్, వెంకట నర్సయ్యా, వజ్జల శ్రీనివాస్, స్రవంతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కిట్‌ల పంపిణీ

**మెట్‌పల్లి సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**



సఫాయి మిత్రా సురక్ష శహర్‌లో భాగంగా మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లను కమిషనర్ మోహన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్‌లో పారిశుద్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు వారి ఆరోగ్యంను దృష్టిలో ఉంచుకొని ఆప్రన్లు, గ్లౌజులు, బూట్లు, పంపిణీ చేయడం జరిగిందని తప్పనిసరిగా వీటిని ధరించి కార్మికులు పనులు నిర్వహించాలని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నాగేశ్వరరావు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్, నిజాం పాల్గొన్నారు.

# మండలస్థాయి పోషణ ఆహారం మేళ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని గోనెకాపు సంఘ భవనంలో శనివారం పోషిక మాసం కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. తక్కువ బరువున్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, గర్భిణీలకు చిరుధాన్యాలు సమతుల్య ఆహారం, ఆహార వైవిద్యం, పరిశుభ్రత, ఐరణ్ యొక్క ప్రాముఖ్యత, కిశోర బాలికలకు రక్తహీనత కోసం పరిశుభ్రత, ఐరన్ యొక్క ప్రాముఖ్యత కిశోర బాలికలకు రక్తహీనత కోసం పౌష్టిక ఆహారము గిరిజన సాంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక ఆహార పద్దతులు పోషణపై అవగాహన చిరుధాన్యాలు, కొర్రలు, సామలు, అరికలు, ఐదలు, అండు కొర్రలు, ప్రతిరోజు గర్భిణీలకు, పిల్లలకు, కిశోర బాలికలకు తినే ఆహారంలో అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హరీష్, ఏపీఎం శంకర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఐకెపిసి సురేఖ అంగన్వాడీ ఉపాధ్యాయురాల్లు పాల్గొన్నారు.




# పాలిస్టర్ కాటన్ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకుంటుంది

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ ప్రమాణ స్వీకర కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కాటన్ పాలిస్టర్ దుస్తులు ఎక్కడ అంటే మన సిరిసిల్ల గుర్తుకు వచ్చేల నాణ్యమైన బట్ట తయారికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని అన్నారు. అధునిక టెక్నాలజీతో ముందుకు రావాలని మీకు అండగా ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. వస్త్ర పరిశ్రమపై సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. గత ప్రభుత్వంలో తయారు చేసిన 7లక్షల చీరెలు ఉన్నాయని వాటిని వినియోగించుకోని డబ్బులు చెల్లిస్తాం అని అన్నారు. ఇప్పుడు 10 హెచ్‌పి కాకుండా త్వరలో 20హెచ్‌పి కరెంట్ యారన్ డిపో ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు.పాలిస్టర్ సంఘం అధ్యక్ష కార్యవర్గం ఎకగీవంగా ఎనుక్నుందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు అయిదు రోజుల్లో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యు సిరిసిల్లకు రాబోతున్నారని అన్నారు.తమిళనాడులో ఉన్న వస్త్ర పరిశ్రమ తరహాలో సిరిసిల్ల ఇచ్చే అవకాశం కోసం ఆలోచన ఉందని అన్నారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని శాలువతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి, మార్కెటి చైర్‌పర్సన్ వేలుమల స్వరుప,మహిళ సంఘం అధ్యక్షురాలు కాముని వనిత,సంగీతం శ్రీనివాస్,మంచె శ్రీనివాస్, గుడూరి ప్రవిణ్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ప్రకృతిని కాపాడాలి

## - కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని కెసిఆర్ నగర్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎంఎన్‌జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. దిన చర్యలో భాగంగా ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను నివారించి క్యాన్సర్ రహిత జిల్లాగా సిరిసిల్లను నిలబెట్టాలని అన్నారు. కెసిఆర్ నగర్ ప్రజలు ఉచిత క్యాన్సర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం అండగా ఉండేలా చొరవ తీసుకుంటానని అన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత్ రావు, డాక్టర్ చతుర్వేలు మాట్లాడుతూ ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో క్యాన్సర్ క్యాంప్‌లు నిర్వహించడం వలన ప్రజలలో క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లపై అవగాహన కలుగుతుందని అన్నారు. క్యాన్సర్ రాకుండా హెచ్‌పివి వ్యాక్సిన్ వేసుకోవాలని అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత క్యాంప్‌లో 168 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, ప్రోగ్రాం అధికారి నహీమ్ జహన్, డాక్టర్ స్నేహ, డాక్టర్ రేఖ, డాక్టర్ దీప్తి, డాక్టర్ బాష, డిప్యూటీ డెమో రాజ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు, నాయకులు బైరి నేని రాము, మునిగల రాజు, సత్తు శ్రీనివాస్ రెడ్డి, కొత్త రవీందర్, చెన్నమనేని ప్రశాంత్, చోటు, ఎగుర్ల ప్రశాంత్, సుద్దాల శ్రీనివాస్, హెచ్‌ఈ బాలయ్య, సిహెచ్. సత్యనారాయణ, సతీష్, ఎఎన్‌ఎంలు, ఆశాలు, గ్రామస్తులున్నారు.

# చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యార్దులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్ధులు చదువుతో పాటు క్రీడాలు,రచనలు,సంగీతం, చిత్రలేఖనం, ఉపవ్యాసం వైజ్ఞనిక ప్రయెగాలు మొదలగు రంగంలో వారి అభిరుచి మేరకు ప్రావిణ్యం సాధించాలని అన్నారు. నేటి విద్యార్ధులు ఉన్నత శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా ముదుకు సాగాలని అన్నారు. నేటి విద్యార్ధులు ఉన్నత లక్ష్యాల బావి భారతదేశ భవిష్యు మంచి మార్గాలు అవుతాయని అన్నారు.త్వరలో జరగబోయే జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన ఉత్సవాలల్లో సిరిసిల్ల జిల్లఓ 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల యువతి,యువకులు పోటిలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాపెల్లి లక్ష్మినారయణ, విద్యాశాఖ అధికారి రమేష్ , మున్సిపల్ చైర్‌పర్సన్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అజ్మీరా రామదాసు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి

## - నేషనల్ సర్వీస్ అధికారి వాణి శ్రీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాల, ఫైన్ ఆర్ట్స్ విద్యార్థినీలు నేషనల్ సర్వీసెస్ స్కీమ్ ప్రోగ్రాం ఆఫీసర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిక్షించాలని నినాదించారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా కళాశాల నుంచి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించామని అన్నారు. అనంతరం శ్రమదాన కార్యక్రమం నిర్వహించి, ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశామని తెలిపారు. అక్టోబర్ 2 వరకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమానికి మండల ప్రజల సహాయ, సహకారాలు అందించాల్సిందిగా ఆమె కోరారు. విద్యార్థులు తదితరులున్నారు.

# నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాంమోహన్‌ను మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. సలీం, ఆయూబ్ ఖాన్, తౌటం శ్రీని వాస్, మజీద్ ఖాన్ తదితరులున్నారు.

# కేటీఆర్ పై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మాజి మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోం అని బిఆర్ఎస్‌నాయకులు బోల్లి రాంమోహన్ అన్నారు.శనివారం నిర్వహించిన సమావేశంలో బోల్లి రాంమోహన్ రావు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను కేటిఆర్ అదుకోవడం జరిగిందని అన్నారు. బతుకమ్మ చీరల ఉత్పత్తితో 3వేల 200వందల కోట్ల ఉత్పత్తులను అందించడం జరిగిందని అన్నారు.అపెరల్ పార్కులో వర్కర్ టు ఓనర్ పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు. మహిళలు ఉపాది పోందడం జరుగుతుందని అన్నారు. పద్మశాలి సంఘం భవనం కోసం కేటిఆర్ 5 ఎకరాలు, నిదులు మంజురు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది నియోజకవర్గం ఇంచార్జిగా పద్మశాలిలకు ఎలాంటి సహాయ సహకారలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దార్ల సందీప్,పూర్ణచందర్, రాజేష్, మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మరాజం హజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికల పట్ల జరుగుతున్న దురగాతల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సెల్ ఫోన్‌లు, అవసరం ఉన్న మంచి సమాచారన్ని ఎంచుకోవాలని అన్నారు. విద్యార్ధినులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వనజ, లెక్చర్స్ మురళి, శ్రీనివాస్, సునీత, ప్రవీణ్, నవీన్, అఫ్రోజ్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మణికంఠ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జాతీయ విద్య విధానం అములు అలోచన విరమించుకోవాలని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపాన చేయడం జరుగుతుందని అన్నారు విద్యార్థుల సమస్యలు ప్రభుత్వ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తోమ్మిది నెలలు గడిచిన ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని అన్నారు. విద్యాశాఖ తనవద్దే ఉంచుకొని కనిస మౌళిక వసతుతులు కల్పించడంలో విపలం అయ్యారని అన్నారు. వర్షాలు పడితే శిథిలా వవస్థలలో కొన్ని పాఠశాలు ఉన్నాయని అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల ఉన్న విద్యార్థులు సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్, ఈశ్వర్,రాము, అబి,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ విజయవంతం

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
హరిహార కళాభవన్ నందు జరిగిన కార్యక్రమం విజయవంతం చేసిన తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల ఫోరం పక్షాన కళాభివందనములు. గత ఆరు సంవత్సరాలుగా ఉద్యమకారుల కొరకు మీరు చేస్తున్న సేవా చాలా గొప్పదని, మీ అడుగుజాడల్లో మా కళాకారుల మందరం నడుస్తామని తెలుపుతూ ఉద్యమకారుల ఆశాజ్యోతి కళాకారుల కళాబంధు డాక్టర్ చీమ



శ్రీనివాస్ రావు, రాష్ట్ర అధ్యక్షులు కి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి టియుఎఫ్ టివి ఛానల్ ప్రతినిధి వెంగల భాస్కర్ కి అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులందరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులు అందరికి, రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి దాదాపుగా 220 మంది కళాకారులు పాల్గొని కళా ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులు, కళాకారిణిలు అందరికి, మాకు ఆర్థిక సాయం అందించిన ఉద్యమ నాయకులకు హృదయపూర్వక కళాభివందనములు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి, ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసి అధ్యక్షులు బొజ్జ కనకయ్య, జిల్లా సమైక్య గౌరవ అధ్యక్షులు బొడ్డ రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకళ విభాగం కోకన్న, కసపర్తి హన్మాండ్లు, బొడ్డ నారాయణ, గుమ్మడి రాయలసీమ గౌడ్, బుర్రి శంకరయ్య, మొగులూరు లక్ష్మీరాజ్యం, శ్రావణపల్లి లక్ష్మినారాయణ, చిలుముల రమేష్ చారి, వనం రాజయ్య, మరి మల్లేశం, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతంగా నిర్వహించిన వైద్య శిబిరం

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం కింద వైద్య శిబిరం నిర్వహించారు. డా. వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు,



రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ రాంబాబు రోగులకు సూచించారు. రోజు 30 నిమిషాలు రెగ్యులర్ వాకింగ్, జాగింగ్ లేదా సైక్లింగ్ తక్కువ ఉప్పు తీసుకోవడంతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఒత్తిడి, శారీరక నిష్క్రియాత్మకతను నివారించడం గురించి వివరించారు. జీవన శైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా యువతలో గుండె జబ్బులు పెరుగుతున్నాయని డాక్టర్ రాంబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, పాలియేటివ్ కేర్ వైద్యురాలు రవీందర్, ఆరోగ్య విద్యాధికారి అమృత, హెల్త్ సూపర్‌వైజర్, నర్సింగ్ అధికారులు ప్రమీల, సంపూర్ణ, సుమీర తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఒల్లాల రాజ భాస్కర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలం మడిపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఒల్లాల రాజ భాస్కర్ ను గీతా పారిశ్రామిక సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను సంఘం సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒల్లాల రాజభాస్కర్, ఉపాధ్యక్షులుగా నాగపూరి కిరణ్, డైరెక్టర్లుగా ల్యాదల్ల కృష్ణమూర్తి, నేరెళ్ళ కృష్ణమూర్తి, ఉమ్మగాని సారంగం, మాచర్ల సదానందం, బోనగాని శ్రీనివాస్, నాగపూరి తిరుపతి, పంజాల మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా అధ్యక్షుడు ఒల్లాల రాజభాస్కర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో గీతా కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

## నేడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ, జిల్లా నాయకత్వం




ఆదేశాల మేరకు శంకరపట్నం మండల నూతన కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఈనెల 29న ఆదివారం జరగనున్నట్లు మానకొండూర్ నియోజకవర్గం సంఘం ఇంచార్జీ దేవునూరి కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకానికి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో హాజరై ఈ కమిటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ నియామకానికి మండల పరిధిలోని ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలు అర్హులుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొట్టే అర్జున్, ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు గరిగె ప్రభాకర్, బండారి తిరుపతి, సంఘం సభ్యులు నాంపల్లి తిరుపతి, ఎల్క పల్లి సుధీర్, గొర్ల కొమురయ్య, ఆడితం కుమారస్వామి, ఓదెల దేవరాజ్, రాజు, దేవునూరి రాకేష్, కన్నం సోను, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## కెవికె కార్యదర్శి ముద్దసాని మృతి.. జమ్మికుంటలో పలువురి సంతాపం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
ఉత్తర తెలంగాణ ప్రాంతంలో 40 సంవత్సరాల క్రితం జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో గ్రామ నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో దివంగత ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత పరిపాటి జనార్ధన్‌రెడ్డి శనివారం



హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన ముద్దసాని సత్యనారాయణరెడ్డి కార్యదర్శిగా ఈ ప్రాంత రైతాంగం కోసం ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పలు రకాలైన సేవలందించారు. సత్యనారయణరెడ్డి మృతి పట్ల జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్‌లతో పాటు ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యోగ సిబ్బంది, ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రెడ్డి మృతి జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాల రైతులకు తీరని లోటని వారు సంతాపంలో పేర్కొన్నారు.

## జాతీయ లోక్ ఆధాలత్‌లో 1559కేసుల పరిష్కారం.. రాజీమార్గమే.. రాజామార్గం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ న్యాయస్థానంలో జాతీయ లోక్ ఆధాలత్‌ను జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆదేశానుసారం నిర్వహించారు. ఈ ఆధాలత్‌లో పి ఆలేఖ్య ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, పద్మా సాయిశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి, జి స్వాతి రెండోవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, టి ఈశ్వరయ్య స్పెషల జ్యూడిషియల్ మేజిస్ట్రేట్, హుజురాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీల ఆధ్వర్యంలో శనివారం న్యాయస్థానం పరిధిలోని దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మూడు క్రిమినల్ కేసులను,




మరో 12 వివిధ రకాల కేసులను లోక్ ఆధాలత్‌కు హాజరైన ఇరు వర్గాల అభీష్టం మేరకు రాజీమార్గమే రాజామార్గం అంటూ ఇరు వర్గాలు ఒప్పుకోవడంతో 1559కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ఏ పనిచేసిన చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా ధర్మబద్ధంగా, న్యాయబద్ధంగా చేసుకోవాలన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పిదాలకు జీవితకాలం బాధపడవల్సి వస్తుందని, ఎప్పుడైన ఇరువర్గాలు రాజీమార్గంలో ముందుకు అడుగులు వేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గోస్కుల శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుర్రం శ్రీనివాస్, ఎజిపి లోక్ అధాలత్ సభ్యులు ఎత్తుతి అరుణ్‌కుమార్, శరత్‌కుమార్, గాయత్రి, వసంత, ఎన్ రాం ఉపేందర్, ఇతర న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించాలి.. ఏఈ సురేష్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
వినియోగదారులకు కరెంట్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు జమ్మికుంట పట్టణంలో 33/11 కెవి ఆబాది జమ్మికుంట సబ్ స్టేషన్ నిర్వహణ పనులను ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆబాది జమ్మికుంట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11.00గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని శనివారం పట్టణ ఏఈ సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోని కృష్ణాకాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, టీచర్స్ కాలనీ, కొత్త మార్కెట్ ఏరియా, బస్టాండ్ ఏరియా, గాంధీచౌక్ ఏరియా, కేశవపూర్, ఆబాది జమ్మికుంట ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, పట్టణంలోని వినియోగదారులు, మిల్లుల యజమానులు సహకరించాలని ఏఈ సురేష్ అన్నారు.

## మహోన్నత స్వాతంత్ర్య ఉద్యమపోరు కెరటం భగత్ సింగ్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండల కేంద్రంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.... భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తన జీవితాన్ని త్రుణప్రాయంగా దేశం కోసం అర్పించిన మహోన్నత గొప్ప



నాయకుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని తెలిపారు. ఆయన వెంట బిసి రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్‌జి కాంపిటీషన్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రతిభ

***కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :***
కరీంనగర్ కోతిరాంపూర్ ఎల్‌జి షోరూం వారు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో బ్లూబెల్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.




దాదాపు 60 మంది విద్యార్థులు ఈ పోటీలో విజయం సాధించినట్లు తెలిపారు. డ్రాయింగ్ కాంపిటీషన్లో ఏ అర్జున్, ఎం. వైష్ణవి, ఎం.నిత్యశ్రీన్న బహుమతులు గెలుచుకున్నారు. భరతనాట్యం కాంపిటీషన్లో కే. హాత్రిని, ఆర్ మనోజ్ఞ, కె. వర్షిని బహుమతులు తెలుచుకున్నారు. పాటల పోటీలో ఏ. అద్వైత, పి. త్రినాథ్, పి.లాస్య అదేవిధంగా పెయింటింగ్ విభాగంలో ఎన్. మోక్షక్, బి.సాయి సుహాన్, ఎస్.ఆశ్వంత్ వరుసగా విజేతలుగా నిలిచి బహుమతులు సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇలాంటి బహుమతులు మరెన్నో గెలవాలని తెలిపారు.

## అచీవర్స్‌లో వండర్స్ ఆఫ్ కలర్స్‌డే వేడుకలు

***కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :***
కరీంనగర్ కోతి రాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో గత నాలుగు రోజులుగా ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా



వండర్స్ ఆఫ్ కలర్స్ డే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రతి రోజు ఒక్కొక్క రంగు యొక్క విశిష్టత తెలియజేస్తూ నేడు ఇంద్రధనస్సులో ఉన్నటువంటి రంగులను వివరిస్తు విద్యార్థినీ విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిద రంగులు దుస్తులు ధరించి వివిధ రంగుల వస్తువులను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు రంగులపై అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తిరుపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సాగర్ రెడ్డి

***ఓదెల, ప్రభాత వార్త:***
ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామ విలేకరి మారం తిరుపతి రెడ్డి తండ్రి మారం శ్రీనివాస్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పడాల రాజు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఐటి దాడులను ఖండిస్తున్నాం

***ఓదెల, ప్రభాత వార్త:***
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఐటి దాడులను ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఓదెల మండలంలోని మడక గ్రామంలో



విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడి ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా ప్రజా పాలన జరుగుతుందని, అది మింగుడు పడని కేంద్ర బిజెపి ప్రభుత్వం తమకు ప్రజాధరణ కరువుతుందని గమనించి, మా నాయకులపై ఐటి, ఈడి దాడులు చేయిస్తూ చట్టబద్ధత కలిగిన స్థలాలను తమ ఇష్టరితీన వాడుకుంటూ ప్రతిపక్షాలను బలహీన పరిచినందుకు ప్రయోగిస్తూ కుట్రపూరిత చర్యలకు పాల్పడుతూ మా పార్టీ ప్రజాప్రతినిధులను, నాయకులను దెబ్బకొట్టే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే మా మంత్రి పొంగులేటి పై ఐటి చేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తిరెడ్డి కోమల్ రెడ్డి, గోశిక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

***బోయినిపల్లి, ప్రభాత వార్త:***
బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశం



జరిగింది. ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యురాలు బొడిగె శోభక్క హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి బూత్ లో 200 సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరుశరాములు, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమ్మిరిశెట్టి గంగయ్య, బిజెపి నాయకులు సారంపల్లి రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు మెరుపుల గంగాధర్ గౌడ్, మల్కాపూర్ బూత్ అధ్యక్షులు బొంగోని వినయ్ కుమార్, గడ్డమిది నరేష్, బొంగాని ప్రదీప్, జాగిర్ వేణు, సిరికొండ ప్రసాద్, అమిరిశెట్టి అంజయ్య, ఏడపల్లి శ్రీనివాస్, గడ్డమీది మనోజ్, బొంగాని వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

***ఓదెల, ప్రభాత వార్త:***
భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వారోత్సవాల సందర్భంగా మోగా రక్తదానం ఏర్పాటు చేశారు. పెద్దపల్లి రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో బిజెపి ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ 25 సార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తా

### కరీంనగర్‌లో వాకర్స్‌ను కలిసి మద్దుతు కోరిన నరేందర్ రెడ్డి

***కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :***
రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా నిలువడానికి, సేవకుడిగా పని చేసేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నాని కరీంనగర్, ఆదిలాబాద్,



మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ జ్యోతిబాపూలే, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మైధానంలో వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు చాలా మంది నాయకులు రాజకీయ భవిష్యత్తు కోసం పనిచేశారని, కాని నేను మాత్రం ఒక సేవకుడుగా పనిచేస్తానని పట్ట భద్రులకు భరోసా ఇచ్చారు. నన్ను ఆదరించండి మీ అండగా నేనూంటానని అన్నారు.

## సీడ్ బాల్స్ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతాయి

***వీణవంక, ప్రభాత వార్త:***
వాసవి క్లబ్ అధ్యక్షుడు సీడ్ బాల్స్‌తో పర్యావరణ పరిరక్షణతోపాటు చెట్ల పెంపకానికి ఎంతో దోహదపడుతాయని ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు రామిడి శ్రీనివాస్ అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన వీణవంక వాసవి క్లబ్, వీణవంక క్లబ్ క్వీన్స్ వనిత ఆధ్వర్యంలో ఆ కళాశాల విద్యార్థులచేత సీడ్ బాల్స్ చేయించారు. ఈ సీడ్ బాల్స్ మర్రి, రావి, పెసెర, శనిగ విత్తనాలను పొందుపరిచి చేయడం జరిగింది, క్లబ్ సభ్యులు, విద్యార్థులు కలిసి 20200 బాల్స్ తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రాం మోహన్, అధ్యక్షులు భాస్కర్, కత్తెరశాల రవీందర్, జయపాల్ రెడ్డి, శోభన్ బాబు, స్వప్న, సుమలత, కరుణ, కల్పన, శైలజతో పాటు వాసవి, వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.



# జగిత్యాల విహెచ్‌పి మహా నిరసనకు తరలిరావాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ నెయ్యి విషయంలో హిందూ సాంప్రదాయాలను కించపరిచే విధంగా ప్రవర్తించినందుకు నిరసనగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనకు స్వచ్ఛందంగా తరలిరావాలని విహెచ్‌పి నాయకులు పిలుపునిచ్చారు.హిందూ ఆచారాలపై జరుగుతున్న దాడులను ఖండించడానికి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందు బంధువులు స్వచ్ఛందంగా తరలిరావాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా గోసంరక్షక్ ప్రముఖ్ ఆడెపు



నరేష్,బిజెపి మండల అధ్యక్షుడు కట్ట మహేష్,విహెచ్‌పి మండల అధ్యక్షుడు కుంబర్కర్ అరుణ్,మండల ప్రధాన కార్యదర్శి,ఆవుల వెంక టేష్ యాదవ్,భజరంగ్‌దళ్ కో కన్వీనర్ భీమ జలపతి,చౌటపల్లి తిరుప ति,తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ మండల నూతన విద్యాధికారికి ఘన సన్మానం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కేంద్రంలో శనివారం రోజున జెడ్పిహెచ్ఎస్ బీర్‌పూర్ కాంప్లెక్స్ మీటింగ్‌లో భాగంగా బీర్‌పూర్ మండలంలో నూతనంగా మండల విద్యాధికారి బాధ్యతలు స్వీకరించిన సిరువ నాగభూషణం జెడ్పిహెచ్ఎస్ నరసింహులపల్లి జిహెచ్ఎంని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు,రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎంపిపిఎస్ బీర్‌పూర్ ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం బృందం గుడిసె పూర్ణచందర్,మాచర్ల హేమలత,డి.ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ఎస్.నాగభూషణంకి ఘనంగా సన్మానం చేసి అదృష్ట మొక్కను బహుకరించి అభినందించడం జరిగింది.ఇందులో జీవో నెంబర్ 25ను ఉపసంహరించుకోవాలని ,అలాగే అన్ని ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ ఎడ్యుకేషన్ విధానాన్ని అందించాలని విద్యార్థుల గుణాత్మక విద్యను అందించడానికి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంలు కోరారు.ఇందులో బీర్‌పూర్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంగనబట్ల నరసింహమూర్తి,ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంలు జూపాక సుదర్శన్,జి.పూర్ణచందర్,ఎం.హేమలత,డి.ప్రసన్నకుమార్,రిసోర్స్ పర్సన్స్,జి.శ్రవణ్‌కుమార్,ఎ.రమేష్,ఎస్.రాజేష్,ఎం.మహేష్,వివిధ పాఠశాలల ప్రదానోపాద్యాయులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# వయోవృద్దుల హక్కులు,సంరక్షణ చట్టంపై అవగాహన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవంను పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి వయోవృద్దుల పోషణ,సంరక్షణ చట్టంపై శనివారం అవగాహన సదస్సు కార్యక్రమం పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లావణ్య సఖి లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వయోవృద్దుల పోషణ,సంక్షేమ చట్టం,2007కి ముందు,హిందూ దత్తత పోషణ చట్టం,1956 ప్రకారం వృద్దులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే.ఈ విషయంలో పిల్లలను అడిగే హక్కు తల్లిదండ్రులకు ఉంది.తల్లిదండ్రులను తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉన్నప్పుడు చట్టమే వారి పోషణ కయ్యే ఖర్చులను పిల్లల నుంచి ఇప్పిస్తుంది అని చెప్పడం జరిగింది.వయోవృద్దుల పోషణ,సంరక్షణ చట్టం గురించి వయోవృద్దులందరికీ అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్,మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ కో ఆర్డినేటర్ అశ్విని,హేమశ్రీ,జగిత్యాల జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి కరబూజ



రవీంధర్,వైద్య బాల మురళీకృష్ణ,కొలుచాల రవీంధర్,కమిటీ మెంబర్స్ కంటే అంజయ్య,ప్రభాకర్ రావు,జి.గంగాధర్,జి.చిన్న రాజయ్య,సి.గంగాధర్,ఎస్.గంగారాం,కె.వెంకట్ రమణ,మిస్సాక్ అహ్మద్,పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విప్లవమార్గంలో దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చేందుకు

## గొప్ప ప్రయత్నాలు చేసిన మహనీయుడు భగత్‌సింగ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశ స్వతంత్ర ఉద్యమంలో అనేక మందిని చైతన్యం చేసి, విప్లవమార్గంలో దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసిన మహనీయుడు భగత్‌సింగ్ అని గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే 23 సంవత్సరాలకు బ్రిటీష్ వారి చేతుల్లో ఉరి తీయబడ్డ గొప్ప దేశభక్తుడని, ఎంతో మంది నాయకులు బలిదానం మన దేశ స్వాతంత్రం, మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిప బాధ్యత మనపై ఉందని



అన్నారు. ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్‌లో చేరి మనవంతు బాధ్యతగా సామాజిక సేవ చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్, అధ్యాపకులున్నారు.

# అక్టోబర్ 6న ఉచిత కంటి వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

అక్టోబర్ 6న ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ 32వ డివిజన్‌లోని కార్పొరేటర్ క్యాంప్ ఆఫీస్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కార్పొరేటర్ అయిత శివ కుమార్, ఆలయ ఫౌండేషన్ సిఈఓ పరికిపండ్ల రాము తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో కూడా పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లవుజ్జుల విజయానంద్, హరి రామకృష్ణ, మేకల శ్యాం కుమార్, సంకె రవీందర్, పల్లె ప్రశాంత్, మహేష్, దేవేందర్, పున్నం చందు, రఘురాం, రాగుల కిరణ్ తదితరులున్నారు.



హుజూరాబాద్ వార్త

# క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

## ఓటమి గెలుపుకు నాంది

## క్రీడాకారులు కటోర శిక్షణ చేయాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద మిని స్టేడియంలో జగిత్యాల జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ ముగింపు కార్యక్రమాలకు హాజరై క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.క్రీడల అభివృద్ధికి సిఎం పూర్తి సానుకూలంగా ఉన్నారని,స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో రాష్ట్రంలో క్రీడాకారులను ఒలంపిక్ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే అవకాశం దొరుకుతుందని,నియోజకవర్గంలో క్రీడలకు నావంతుగా సహకారం ఉంటుందని,చిన్న పెద్ద తేడా లేకుండా అందరు వ్యాయామం చేయాలని ఆరోగ్యానికి మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్,యువజన క్రీడల నాయకులు సీతారం నాయక్,పెటా అధ్యక్షులు పడాల విశ్వ ప్రసాద్,నాయకులు అడువాల లక్ష్మణ్,చెట్‌పల్లి సుధాకర్,జక్కుల చంద్రశేఖర్,పిఈటిలు,క్రీడాకారులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల మేరకు చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పాఠశాల సిబ్బంది ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఇఓ సిహెచ్‌విఎస్ జనార్ధన్ రావు హెచ్చరించారు. జిల్లాలో నాలుగు వారాలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి సిహెచ్‌విఎస్ జనార్ధన్ పర్యవేక్షణలో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కెజిబివి, ఆదర్శ పాఠశాలలు, టిఎస్ఆర్ఐఎస్, యుఆర్ఎస్ మొదలైన 534 పాఠశాలలను గూగుల్ ఫారం ద్వారా ప్రతి రోజూ సుమారు 2300 బోధన, బోధనేతర సిబ్బందిని పర్యవేక్షిస్తూ సంక్షిప్తంగా నివేదిక రూపంలో జిల్లా పాలానాధికారికి సమర్పిస్తున్నట్లు తెలిపారు. వారి వివరాలను ఈ నివేదికలో నిక్షిప్తం చేసినట్లుపేర్కొన్నారు. ఈ విధానం ద్వారా సెలవులలో ఉన్న సిబ్బంది మినహా మిగతా వారందరూ ప్రార్ధనా సమయానికి హాజరై దాదాపు 30వేల మంది విద్యార్థులకు గుణాత్మక విద్యనందించడంలో ఎంతో దోహద పడుతుందని అన్నారు.

# అభివృద్ధి దూసుకుపోతూ ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న భారత్

**- బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రధాని మోడీ నాయకత్వంలో అభివృద్ధి దూసుకుపోతూ ప్రపంచ దేశాలను భారత్ ఆకర్షిస్తుందని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో యువమోర్చా , బిజెపి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని, జిల్లా కేంద్రంలో కూడా బిజెపి, రెడ్ క్రాస్ వారి సౌజన్యంత ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చవాలా మంది బయటికి వచ్చి రక్తదానం చేయకపోవడం వల్ల తలసేమియా, ప్రసవ సమయంలో, గుండె సంబంధిత వ్యాధుల వారికి, ప్రమాదాల సమయంలో అధిక రక్తస్రావం జరిగే పేషంట్లకు సరైన సమయానికి రక్తం లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలా బాధపడే వారికి ఈ విధంగా చేసినటువంటి రక్తదానాల ద్వారా రోగులకు మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగెడ రాజేశ్వర రావు, క్యాతం వెంకట రమణ, పోల్సాని సంపత్ రావు, ఒల్లె తిరుపతి, కారంగుల శ్రీనివాస్, కోదాటి రమణా రావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, మునుజ రాజేంద్ర ప్రసాద్, వేల్పుల రమేష్, పుదరి హరిష్, వినయ్, గాదాసి సతీష్, హరీష్, అంజి తదితరులున్నారు.

# లాభాల లెక్కలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సింగరేణిపై ఉంది

**- ఎస్‌సిఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి 2023-24లో సాధించిన లాభాల లెక్కలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో ఫిట్ కార్యదర్శి ఎ.శంకరన్న అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. లాభాల లెక్కలపై కార్మికులందరూ అఒమయంలో ఉన్నందున గతంలో కార్మికులకు తెలియజేసిన మాదిరిగా కరపత్ర రూపంలో కార్మికులకు పన్నులకు ముందు, పన్నుల తరువాత సంస్థకు ఎంత లాభం వచ్చిందనే విషయం గత సంవత్సరంతో కూడా కలిపి తెలియజేయాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా 35 శాతం వాటా రావాలని డిమాండ్ చేసిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు అధికారంలోకి రాగానే ప్రభుత్వం చెప్పిన మాటలకు గంగిరెద్దుల తల ఊపుతూ కేవలం 33శాతానికి ఒప్పుకొని రావడం, పన్నులు పోగాల వచ్చిన లాభాల నుంచి వాటా పంచాల్సి ఉండగా, లాభాల డబ్బుల నుంచి సగం మేర పక్కకు పెట్టి సగాన్ని పంచుతూ 33శాతం అంటూ గొప్పలు చెప్పుకోవడం గెలిచిన సంఘాలకే చెల్లిందని ఎద్దేవ



చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్, తోట నరహరి రావు, ఎస్‌కె.గౌస్, వంగల రామన్న, పి.శ్రీనివాస రావు, ఎ.శంకరన్న, పి.సమ్మయ్య, భీమా నాయక్, శివ రామరెడ్డి, జంగాపల్లి మల్లేష్, ఈదుల సాగర్, కొండపల్లి కృష్ణ, బొంకూరి సురేష్ తదితరులున్నారు.

# ఓదెల మల్లన్న చైర్మన్ యాదవులకే ఇవ్వాలి

**- ఎమ్మెల్యే విజయ రమణా రావుకు వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఓదెల మల్లికార్జున స్వామి చైర్మన్ పదవి తిరిగి యాదవులకే ఇవ్వాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కోరారు. మల్లన్న సన్నిధిలో ఆలయ చైర్మన్ మేకల మల్లేశంతో కలిసి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున మహాస్వామి దేవాలయం ప్రస్థానం మొదలైనప్పటి నుంచి ఒకేసారి 2022 సంవత్సరంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకలమల్లేశం యాదవ్ చైర్మన్, నలుగురికి డైరెక్టర్ పదవుల అవకాశం రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్‌కుమార్ యాదవ్, గొర్రెల పెంపకం దారుల యూనియన్ మాజీ చైర్మన్ తమ్ముడబోయిన ఓదెలు యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు గాజనవేణి సదయ్య యాదవ్, తాత రాజు యాదవ్, ఆసరి రమేష్ యాదవ్, విద్యార్థి సంఘ నాయకుడు కూకట్ల నవీన్ యాదవ్, డైరెక్టర్ మల్లేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, సంపత్ యాదవ్, గట్టయ్య యాదవ్, గట్టు యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం పోరాటంకు ముందుకు రావాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, జీవో 22 అమలు చేయాలని, హైపవర్ కమిటీ వేతనాలు అమలు పరచాలని, ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ చేస్తున్న పోరాటాల్లో కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారంకు ముందుకు వచ్చి పోరాటాల్లో పాల్గొనాలని యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని సెక్టార్ లో ఉన్న డస్ట్ జోన్ కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యాజమాన్యంచే కాంట్రాక్టు కార్మికులకు దసరా పండుగగా లాభాల నుంచి బోనస్ ఇప్పించిందని, ఇది ఎఐటియుసి ఘనతేనని అన్నారు. రాబోయే రోజుల్లో ఎఐటియుసి ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు నిర్వహించి, హక్కుల సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో కార్మికులు లింగన్న, చంద్రయ్య తదితరులున్నారు.

# కాంట్రాక్టు కార్మికుల ఆనందానికి అవధులు లేవు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి గడించిన లాభాల నుంచి కాంట్రాక్టు కార్మికులకు దసరా కానుకగా 5వేల రూపాయలను బోనస్‌గా ప్రకటించడంతో వారి ఆనందానికి అవధులు లేవని కాంగ్రెస్ నాయకురాలు మనాలీ ఠాకూర్ అన్నారు. గోదావరిఖని విఠల్ నగర్‌లోని సింగరేణి కాంట్రాక్టు కార్మికులను శనివారం ఆమె కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ప్రకటించడం చాలా సంతోషకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే గరీబోళ్ల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మికులున్నారు.





# సత్తా చాటిన సింగరేణి ఆర్జీ I ఉద్యోగులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇండియా రాష్ట్రం సంబల్పూర్ మహానంది కోల్ ఫీల్డ్ లిమిటెడ్ ఐబి వ్యాలీలో నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి బాడీ బిల్డింగ్, పవర్, వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్ 2024-25 పోటీల్లో సింగరేణి ఆర్జీ 1 ఏరియా ఉద్యోగులు తమ సత్తా చాటారు. మహిళా విభాగం నుంచి పవర్ లిఫ్టింగ్ కేటగిరిలో ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న సిహెచ్. సాయిలత 84 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో స్వర్ణ పథకం సాధించారు. అదేవిధంగా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఫిట్టర్‌గా పని చేస్తున్న జి.రాజయ్య 84 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. వీరిని ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, చీఫ్ కో ఆర్డినేటర్, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి బంగారు సారంగపాణి అభినందించారు.

# ఘనంగా మగువ క్లినిక్ ప్రారంభోత్సవం


గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని లక్ష్మీనగర్‌లో లక్ష్మీవాణి ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మగువ క్లినిక్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ హాజరై రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ప్రారంభించి, నిర్వాహకులు డాక్టర్ లక్ష్మీవాణికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, మహిళలు తదితరులున్నారు.

# పదవీ విరమణ పొందనున్న జిఎం క్వాలిటీకి ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రామగుండం రీజియన్ క్వాలిటీ జిఎంగా విధులు నిర్వహిస్తున్న కెవి రావు ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న సందర్భంగా ఆర్జీ 1 పరిధిలో ఓసిపి 5 సైట్ ఆఫీస్‌లో ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి సత్కరించి, సింగరేణికి ఆయన అందించే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, మేనేజర్ అనిల్ గబాలే, సిఎంఒఎ సింగరేణి వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ ఓసిపి 5 గుర్రం ప్రభుదాస్, డివైఎస్ఇ మహేష్ తదితరులున్నారు.

# యాంటీ రేబీస్ టీకాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అంతర్జాతీయ రేబీస్ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రాంతీయ పశు వైద్య శాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలను శనివారం పంపిణీ చేశారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాల పిల్లలకు అనంతరం రేబీస్ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శంకర్, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సహాయ సంచాలకులు డాక్టర్ వేణుగోపాల్ రావు తదితరులున్నారు.

# సంఘాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదే

## ఊటూరు సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :




ప్రాథమిక సహకార సంఘాలను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదే అని సంఘ సభ్యులు మాపై నమ్మకంతో గెలిపించి పదవులు అప్పగించారని మాపదవులు, సంఘంలోని ఉద్యోగులకు రైతులు పెట్టిన బిక్ష అని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అన్నారు. శనివారం మానకొండూర్ మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా సీఈవో ఎడ్ల స్వామిరెడ్డి అర్ధసంవత్సర వార్షిక నివేధికను సంఘం సభ్యులకు చదివి వినిపించారు. ఇటీవల సొసైటీపై వచ్చిన అవినీతి ఆరోపణలు, రైతు రుణమాఫీ అంశాలపై సంఘం సభ్యులు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ సమాధానం ఇచ్చారు. సొసైటీ ఉద్యోగులు, సిబ్బంది సంఘం రైతుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని పలు గ్రామాల రైతులు ఆరోపించారు. ఊటూరు గ్రామంలో పెట్రోల్ బంక్ నిర్మాణంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, అంతేకాకుండా సంఘంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై డైరెక్టర్లు మందల సంపత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పడాల చక్రవర్తి, దొమ్మటి మల్లేశం, చైర్మన్ ప్రదీప్‌రెడ్డిని ప్రశ్నించగా చైర్మన్ పాలకవర్గం మధ్య కొంతసేపు గొడవచోటు చేసుకుంది.

అనంతరం చైర్మన్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీలో 811మంది రైతుల జాబితా ప్రభుత్వానికి పంపీయడం జరిగిందని, అందులో 541మంది రైతులకు రుణమాఫీ వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో సాంకేతిక కారణాల వలన తప్పిదం జరిగిందని ఒప్పుకున్నారు. ఆరైతుల పూర్తి వివరాలను అధికారులకు పంపించడం జరిగిందని, అందులో నలుగురు రైతులు రుణమాఫీ అమలవుతోందని, మిగితా ఇద్దరు రైతుల వివరాలను రెట్టిపై చేసి ప్రభుత్వానికి పంపించామని, త్వరలోనే వీరికి రుణమాఫీ జరిగేలా సంఘం తరఫున కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంఘంలో కొందరు పాలకవర్గ సభ్యులు స్వార్థ రాజకీయాలకోసం సొసైటీని బద్నామ్ చేస్తున్నారని ఆరోపించారు. సంఘంలో రాజకీయాలు వద్దని హెచ్చరించారు. ఐదు గ్రామాల సంఘం సభ్యులు నాపై నమ్మకంతో రెండుసార్లు వరుసగా చైర్మన్‌గా గెలిపించారని వారికి జీవితకాలం రుణపడి ఉంటాన్నారు. ఊటూరులో పెట్రోల్ బంక్ తప్పకుండా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సంఘంలో ఆరు లక్షలు ఉన్న డిపాజిట్లు ఐదు కోట్లకు పెరిగాయని ఇది సంఘం సభ్యల నమ్మకం సహకారంతోనే సాధ్యమైందన్నారు. సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని, సంఘం సభ్యులు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్‌కుమార్, డైరెక్టర్లు ఎర్ర మల్లయ్య, రాపాక భాగ్యమ్మ, జానత లక్ష్మి, కొత్త రాంరెడ్డి, మందల సంపత్‌రెడ్డి, పడాల చక్రవర్తి, కంకణాల నరసింహారెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, నల్లగాసె కొమరమ్మ, దొమ్మటి మల్లేష్, మార్కెట్ డైరెక్టర్ మైపాల్‌రెడ్డి, నోడల్ అధికారి రాజమౌళి, సంఘం కార్యదర్శి ఎడ్ల స్వామిరెడ్డి, సహాయ కార్యదర్శి రఫీక్,రైతులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి

### - సిఐ ప్రకాష్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:



పోలీస్ అమరుల త్యాగాలు చరిత్రపుటల్లో మరువలేనివని చొప్పదండి ఎస్సై ప్రకాష్ గౌడ్అన్నారు. ఈమేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘికసంక్షేమ శాఖ ఆద్వర్యంలో పోలీస్ అమరుల త్యాగాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రశంసపత్రాలను అందజేసి మాట్లాడారు. 1959 లో చైనా భారత్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో మన భారత దేశ ఆర్మీ జవాన్లు 20 మంది మృతిచెందారని వారి జ్ఞాపకార్థం అప్పటినుండి దేశవ్యాప్తంగా అమరవీరుల వారోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. పోలీసుల పనితీరు దేశ రక్షణ సమాజంలో పోలీసుల పాత్ర ఏమిటనే విషయమువిద్యార్థి దశలోవారికి అర్థం కావాలనే ఆలోచనతో వ్యాసరచన పోటీలను తమ చొప్పదండి పోలీస్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించామని తెలిపారు. పోలీసులు 24 గంటల విదులనునిర్వర్తిస్తారని గుర్తు చేశారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలసాధన కోసం చట్టాన్ని పరిరక్షించడం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. పోలీసులు లేని సమాజాన్ని మనము ఊహించుకోలేమనివిద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాన్ని పరిరక్షించడం కోసం వారి వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు ప్రశంసపత్రాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష, ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, దీప్తి గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

## పురపాలక సంఘం సాదారణ సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ అద్యక్షతన మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు ఆద్వర్యంలో కౌన్సిల్ సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా చేయవల్సిన ఏర్పాట్లను చర్చించారు. పలు తీర్మాణలు సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాడూరిశ్రీనివాస్,మహేశుని సంధ్య, చేపూరి హేమ, బిజిలి అనిత, రాజన్నల ప్రణీత, కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్రభారతి, పెరుమాండ్ల మానస, నలుమాచు జ్యోతి, కో ఆప్షన్ సభ్యులు ఎండిఆజ్జు, గండిలలిత, సమీనా సుల్తానా, మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, ఎంఎఇ ఎస్. రాజేశం, ఇంచార్జీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆర్. సుధాకర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలిబాల్ పోటీల్లో సైనిక్ విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులసైనిక పాఠశాలవిద్యార్థులు హుజురాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని డైరెక్టర్ కె.సి.రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు. ఈ సందర్భంగా అత్యున్నత క్రీడా శిక్షణ ఇచ్చిన పిడి ఇనాక్ పిఇటి విక్రమ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని విజన్న యువసేన అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతి నగర్‌కు చెందిన బండి తిరుమలకు స్వయం ఉపాధి నిమిత్తం శనివారం కుట్టు మిషన్‌ను ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఎంతో కష్టమైన విషయమని, ప్రభుత్వ ఉద్యోగాలకు పరీక్షలు రాసుకుంటూ స్వయం ఉపాధి వైపు దృష్టి సారిస్తే సమయం వృథా కాదని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్నపై ఉన్న అభిమానంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహరాజ్, అహ్మద్, సమ్మక్క, పూసల పద్మ, బండారి లత, పోరండ్ల లక్ష్మి, వొల్లెపు లత, పలువురున్నారు.

## ఓటర్ల జాబితా ప్రకటించిన అధికారులు

చొప్పదండిప్రభాతవార్త:

చొప్పదండిమండలంలోని 16 గ్రామ పంచాయితీలుగా తుది ఓటరు జాబితాను అధికారులు ప్రకటించారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024 గ్రామ పంచాయితి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఈ ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితి అధికారి ఎ. హరి, ఎంపిడిఒ వేణుగోపాల్‌రావు, పాల్గొని పర్యవేక్షించారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్నివెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పెద్దెల్లి అనిల్ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును సందర్శించిమాట్లాడారు. రెండెళ్లు అవుతున్న ఇప్పటికి నిర్మాణం పూర్తికాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే పనులు చెపట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలని కోరారు.

## 11 కోట్ల రూపాయల రుణాలను అందించాము

### సింగిల్ విండో అర్ధ వార్షిక మహా సభలో చైర్మన్ రమణారెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల సింగిల్ విండో అర్ధవార్షిక మహాసభ సర్వ సభ్య సమావేశం శనివారం రోజున చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగిల్ విండో ద్వారా మండలంలోని రైతులకు దాదాపు 2023-24 సంవత్సరానికి సంబంధించి 11 కోట్ల యాభై లక్షల రూపాయల దీర్ఘ, స్వల్ప కాలిక రుణాలను అందించామని, యాసంగి సీజన్‌లో లక్షా నలభై వేల క్వింటాళ్ళ వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గునుకులపల్లిలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్, సింగిల్‌విండో కార్యాలయం పైన మొదటి అంతస్తు నిర్మాణాలు దాదాపుగా పూర్తి దశకు చేరుకున్నాయని త్వరలోనే వాటిని ప్రారంభించుకుంటామని చైర్మన్ తెలిపారు. రైతులు తీసుకున్న పంట రుణాలు, పౌల్ట్రీ రుణాలు, పాడి పరిశ్రమతో బాటు, వ్యాపార రుణాలలను సకాలంలో చెల్లించి సింగిల్ విండో అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ కోరారు. త్వరలో డ్రోన్ ద్వారా పంట పిచికారి సేవల్ని కూడా అందుబాటులోకి తేబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, నోడల్ అధికారి వనజ, సింగిల్ విండో డైరెక్టర్లు చిటుమల్ల శ్రీనివాస్, ముద్రకోల రాజయ్య, పోతరవేని శ్రీనివాస్, పేరాల లక్ష్మి, మాచమల్ల లక్ష్మి, బండి లక్ష్మి, సీఈఓ కాటం నర్సయ్య, సిబ్బంది కుమార్, శ్రీనివాస్, లింగయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సంతాన సమస్యలు ఎక్కువ అవుతున్నాయి

### డాక్టర్ సౌజన్య రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల కావ్య శ్రీ నర్సింగ్ హోం నందు హైదరాబాద్ ఊజన్ హాస్పిటల్ డాక్టర్ సౌజన్య రెడ్డి సౌజన్యంతో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 150 మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ఊజన్ హాస్పిటల్ డాక్టర్ సౌజన్యరెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో సంతానలేమి సమస్యలు అధికం అవుతున్న తరుణంలో వారికి సరియైన అవగాహన కోసం ఈ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యాంపులో ఉచితంగా ఓపి,స్కానింగ్,వీర్య పరీక్షలు,సరైన కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు కనకదుర్గ,నాగరాజు,హాస్పిటల్ సిబ్బంది,క్యాంపు ఇంచార్జీ రమేష్ పాల్గొన్నారు.

## క్రీడా మైదానంలో హైమాస్టు లైట్లు పునరుద్దరించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఉన్న హైమాస్టు లైట్లను వెంటనే పునరుద్దరించాలని మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజును నాల్గవ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమసత్యనారాయణ కోరారు. ఆ క్రీడామైదానంలో నిత్యముఉదయం సాయంత్రం వందల మంది ప్రజలు వ్యాయమం చేస్తారని లైట్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు.తక్షణమే లైట్లను పునరుద్దరించాలని కోరారు.

## శ్రీదుర్గామాత ఉత్సవాలకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసిన శ్రీదుర్గా సేవా సమితి సభ్యులు.దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణంలో ముత్యాల పోచమ్మ దేవాలయం ఆవరణలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అడువాల లక్ష్మణ్,కత్రోజ్ గిరి.వినయ్ కుమార్,రవి శంకర్,రమేష్,మహేష్,శ్రీకాంత్,కౌన్సిలర్‌లు కూతురు రాజేష్,కోరే గంగమల్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రిన్సిపాల్ పురస్కారానికి విశ్రాంత ప్రిన్సిపాల్ సదాశివ శర్మ ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రతియేటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగంలో పనిచేసేవారికి అందించే బెస్ట్ ప్రిన్సిపాల్ పురస్కారం 2024 సంవత్సరానికి విశ్రాంత ప్రధానాచార్యులు నాగిళ్ల సదాశివ శర్మ కు దక్కింది. ఈ పురస్కారాన్ని ఆక్టోబర్ నెలలో 27న నెల్లూరు పట్టణంలోజరిగే పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో అందజేయనున్నారు. పురస్కారానికి ఎంపికైన శర్మకు పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు అభినందనలు తెలిపారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయుడికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



ఉద్యోగులు చేసిన సేవలు గుర్తింపు నిస్తాయని ప్రధానోపాధ్యాయులు సురేష్ అన్నారు. చందుర్తి మండలం దేవుని తండాలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రమేష్ బదిలీపై మూడపల్లి పాఠశాలకు వెళ్లగా, శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్కూరి ముఖేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## మండల విద్యాధికారికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన వినయ్ కుమార్‌ను డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ క్యాక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు బూర సదానందం జితేందర్, జిల్లా నాయకులు వంగ తిరుపతి, గుర్రం కృష్ణారెడ్డి, అంబటి శంకర్, మండల బాధ్యులు గుండబోయిన శ్రీనివాస్, మహేష్, ఈగ శ్రీనివాస్, సురేష్, అమృతలాల్, చక్రపాణి, బానోతు రాజు, జలంధర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## వినియోగదారుల శ్రేయస్సే సెస్ లక్ష్యం

### - సెస్ డైరెక్టర్ శ్రీనివాస రావు

చందుర్తి, ప్రభాతవార్త.



వినియోగదారుల శ్రేయస్సే సెస్ సంస్థ లక్ష్యమని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన తర్రె లక్ష్మణ్ పాడి గేదెలు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, బాధిత రైతు లక్ష్మణ్‌కు సెస్ సంస్థ నుంచి 80వేల రూపాయలు మంజూరు కాగా, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావుకు శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సెస్ వినియోగదారుల సంక్షేమమే తమ సంస్థ ధ్యేయమని అన్నారు. ఆర్థిక సహాయం మంజూరు చేసిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఫ్యాక్స్ చైర్మన్ జలగం కిషన్ రవు, మాజీ ఎంపిటిసి పెగ్గర్ల రమేష్ రావు, నాయకులు దప్పుల అశోక్, ముకుంద రావు, బత్తుల కమలాకర్, ఆకుల ఎల్లయ్య, వేణు, రవి తదితరులున్నారు.

## గృహాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

### మండల ప్రత్యేక అధికారి సాయిబాబా

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గృహాలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని మండల ప్రత్యేక అధికారి అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రత్యేక అధికారి సాయిబాబా,మిషన్ భగీరథ ఇంట్రా డిఇఇ మురళి మాట్లాడుతూ గృహాలకు అందించే త్రాగునీటి సరఫరాలో ఏర్పడేటువంటి సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడానికి గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో నుండి గ్రామానికి ఒకరు లేదా ఇద్దరు చొప్పున మంచినీటి సరఫరా చేయడానికి సహాయకుడిని ఎంపిక చేసి వారికి గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆఫీసులో నాలుగు రోజుల పాటు నాలుగు అంశాలపైన శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.మొదటి రోజు ఎలక్ట్రికల్ రెండవ రోజు పంబ్లింగ్ మూడవ రోజు వాటర్ క్వాలిటీ,నాలుగవ రోజు హ్యాండ్ పంపు రిపేర్లపై శిక్షణ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ డిఈఈ రోహిత్,ఎంపిడివో రామిరెడ్డి,ఎంపివో సురేష్‌రెడ్డి,ఏఈఈ లక్ష్మిప్రసన్న,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వేములవాడ జూని యర్ కాలేజీ ప్రిన్సిపాల్ శరత్ కుమార్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు కష్టపడి చదివి, ఉజ్వలమైన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని, దానికి పునాది ఇంటర్మీడియట్ విద్యని, ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందించబడుతుందని, అందుకు గాను విద్యార్థులు చక్కగా చదువుకొని, కళాశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. అనంతరం నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు స్వాగతోత్సవం నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథపిల్లలకు అండగా కాంగ్రెస్ నేత

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఇటీవల కొండ్ర ప్రహర్ష(24)అనే వివాహిత మృతిచెందడంతో వారి ఇద్దరుపిల్లలు 8ఏళ్ల కూతురు, నాలుగేళ్ల కుమారు అనాథలయ్యారు. పత్రికల్లో, సోషల్‌మీడియాలో వచ్చిన కథనాలకు తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీకి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు పాశం సాయికుమార్ తన పుట్టినరోజు సందర్భంగా శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను, ఇద్దరు చిన్నారులను పరామర్శించి సానుభూతి తెలిపి, ఆకుటుంబానికి అండగా నిలిచారు. అనంతరం 50కిలోల బియ్యాన్ని అందజేశారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులకు తనవంతుగా 50కిలోల బియ్యాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నా సాయికుమార్‌ను పలువురు అభినందించారు. అనాథలైన ఇద్దరు పిల్లలకు దాతలు ముందుకు వచ్చి చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్థులు, బంధువులు కోరుతున్నారు.


## హమాలి కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :




మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం పరిధిలో లక్ష్మీపూర్ గ్రామంలో చుక్క రాజయ్య గోదాంలో హమాలిగా(కూలి)పనిచేస్తుండగా ఇటీవల మృతిచెందారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మృతిచెందిన రాజయ్య భార్య మంగమ్మకు కుటుంబ సభ్యులకు ఊటూరు సొసైటీ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడి, పాలకవర్గం ఆధ్వర్యంలో రూ. 2లక్షల రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. రాజయ్య మృతిచెందినప్పుడు సంఘం తరఫున అంత్యక్రియలకు రూ. పదివేల రూపాలయను కూడా అందజేశామని తెలిపారు. మృతుడు రాజయ్య కుటుంబానికి ఇచ్చిన మాటకు సంఘ సభ్యుల సహకారంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్‌కుమార్, సంఘం డైరెక్టర్లు ఎర్ర మల్లయ్య, రాపాక భాగ్యమ్మ, జాంత లక్ష్మి, కొత్త రామ్‌రెడ్డి, మందల సంపత్‌రెడ్డి, పడాల చక్రర్తి, కంకణాల నరసింహారెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, నల్లగాశ కొమరమ్మ, దొమ్మటి మల్లేష్, మార్కెట్ డైరెక్టర్ మండల మహిపాల్‌రెడ్డి, సంఘం సీజీవో ఎడ్ల స్వామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## రాజన్న నిత్యాన్నదాన సత్రానికి లక్ష రూపాయల విరాళం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన సత్రానికి హైదరాబాద్‌కు చెందిన శాస్త్రి జయప్రద దంపతులు శనివారం ఆలయ ఈవో వినోద్ రెడ్డికి లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు.

## ఘనంగా భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూఅర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెల్ల దొరల గుండెల్లో భగత్‌సింగ్ సింహ స్వప్నంగా నిలిచాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, కళావతి, మంజూల, విద్యార్థులున్నారు.

## జీవో 25ను సవరించాలని ఉపాధ్యాయుల నిరసన

చందుర్తి, ప్రభాతవార్త.

ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి విడుదల చేసిన జీవో 25ను సవరించాలని మండల విద్యా వనరుల కేంద్రం ముందు డిటిఎఫ్ ఉపాధ్యాయులు శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సదానందం మాట్లాడుతూ అశాస్త్రీయమైన జీవో 25ను అనుసరించి చేసే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. 20 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు, 60 మంది విద్యార్థులు వరకు 4 ఉపాధ్యాయులు, 60 దాటిన ప్రాథమిక పాఠశాలకు 5గురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల ఉపాధ్యక్షులు వంగ తిరుపతిమాట్లాడుతూ బదిలీ కాబడి విడుదల కానీ ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని, బదిలీలు, పదోన్నతులు, అప్పీల్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జితేందర్, జలంధర్ రెడ్డి, స్టేట్ కౌన్సెలర్‌లు చక్రపాణి, అంబటి శంకర్, మండల బాధ్యులు శ్రీనివాస్ యాదవ్, ఎం.శ్రీనివాస్, ఎం.మహేష్, బి.రాజు తదితరులున్నారు.



# భూ కబ్జాదారులపై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ – ప్రభాతవార్త



మంథని మున్సిపల్‌పరిధిలోని శ్రీపాదకాలనితో పాటు పట్టణ శివారులోని గౌడ్స్,పద్మశాలి సామాజిక వర్గాలకు కేటాయించిన ప్లాట్లలో ఏలాంటి పట్టాలు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేసిన వాటిపైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమకు పిర్యాదు చేశారు. ఏలాంటి పట్టాలు లేకుండా నిర్మాణాలు చేపట్టిన వాటిపైన సమగ్రగ విచారణ జరిపించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని అదే స్థలంలో నిజమైన నిరుపేదలైన అర్హులకు స్థలాలు కేటాయించాలని వారు కోరారు. చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్ ఇంఛార్జీ కమీషనర్ మనోహర్‌కు వారు ఫిర్యాదు చేశారు. ప్రజా సంఘాల నాయకులు బూడిద గణేష్, బాపు రవి, బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

మంథని రూరల్ – ప్రభాతవార్త



నేడు ఎన్టీపీసీలోని లక్ష్మి నరసింహాగార్డెన్‌లో నిర్వహించనున్న మాలల అత్మీయ సమేృళనాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు నూకల శంకర్, మాలమహానాడు సంఘం నంఘం నాయకుడు నూకల బానయ్య, ఆర్ల బాపు, అప్పాల పోచం, రాదండి శంకర్, ఎరుకల రమేష్, ఆర్ల జ్ఞాని, బొగె చంద్రశేఖర్ కోరారు. శనివారం మంథనిలో జరిగిన సమావేశంలో వారు ఆత్మీయ సమ్మేళనానికి సంబందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలు విచ్చినమైపోయారని కొంతమంది అనుకుంటున్నారని వారిరి ఈ అత్మీయ సమ్మేళనంతో కనువిప్పు కల్గించాన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, కెఆర్ నాగరాజు, మల్లెపల్లి లక్ష్మయ్య, గోపీనాథ్ రవిందర్,కాంబ్లి, మామిడి నారాయణ, తదితరులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నారమల్ల లక్ష్మణ్, బొడ్డెల్లి రవి, ఎడ్ల కిష్టయ్య, ఎరుకల పోచం, జంజర్ల రాజు, దాసరి గట్టయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే విద్యార్థినులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ మండలంలోని భూపతి పూర్‌లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. పాఠశాల అడాప్షన్ ప్రోగ్రాంలో భాగంగా ప్రీతి పల్లెపాటి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, రఘు వంశీ మెషిన్స్ టూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, ప్రాజెక్ట్ మెనేజర్ మెర్సీ మేరి ఆధ్వర్యంలో కేజీబివిలో నూతనంగా నిర్మించిన రూ.7లక్షల విలువైన 10 అదనపు టాయిలెట్లను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కెజీబివిలలో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాలికలు చదువులో రాణించాలని కలెక్టర్ అన్నారు. బాలికలకు అవసరమైన ఇతర సదుపాయాల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటామని, రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థిని మెరుగైన ప్రదర్శన కనబరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ప్రతీ పల్లెపాటి, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, ప్రాజెక్ట్ మెనేజర్ మెర్సి మేరీ, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీనియర్ మెనేజర్ మహేష్ కుమార్, జెండర్ అండ్ ఈక్విటి కో ఆర్డినేటర్ కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# డిగ్రీతో పాటు విద్యార్థినులు ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధమవ్వాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



డిగ్రీతో పాటు విద్యార్థినులు ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధమవ్వాలని,కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ప్రొ.రాజేంధర్ సింగ్ అన్నారు.శనివారం జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు.కళాశాల తరగతి గదులను పరిక్షించి విద్యార్థినులతో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం కళాశాల విద్యార్థులు,అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీతో పాటు విద్యార్థినిలు ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ ఆధునిక కాలానికి అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించబడిన సైన్స్ ఫెయిర్ యువజనోత్సవంలో గెలుపొందిన విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.బహుమతులను అందించారు.కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ డా.చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల పూర్వ ప్రిన్సిపల్ డా.వై.సత్య నారాయణ,అకాడమిక్ కో ఆర్డినే టర్ డా.టి. ప్రమోద్‌కుమార్,ఐక్యూఎసి కో ఆర్డినేటర్ డా.ఎన్.వాసవి,యంఎ రహీం, డా.శ్రీలత, రాంచందర్, జమున, సునీత,జ్యోత్స్న,తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శాలపల్లి గ్రామపంచాయతీని నేషనల్ పంచాయతీ అవార్డుకై ప్రతిపాదన

పెగడపల్లి– ప్రభాతవార్త :



మండలంలోని శాలపల్లి గ్రామానికి నేషనల్ ఆవార్డుకు ప్రతిపాదిస్తున్న సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులను పంచాయతీరాజ్ జాయింట్ కమీషనర్ శ్రీనివాస్ శనివారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ఉన్న కంపోస్ట్ షెడ్, నర్సరీ, పల్లె పకృతి వనం, వైకుంఠధామం పనులను పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి కంపోస్ట్ షెడ్‌కు తరళించాలని, గ్రామంలో మురికి కాలువలను, రోడ్లను శుభ్రంగా ఉంచాలన్నారు. పల్లె పకృతి వనం, వైకుంఠధామంలో పూల మొక్కలు పెంచాలని కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రఘువరణ్, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో మహేంధర్, ఏపీయం సమత, ఎపివో అనీల్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జువ్వాడి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



మండలంలోని వేములకుర్తి గ్రామానికి జువ్వాడి నరసింగరావు కొద్ది రోజుల క్రితం వెల్లగా ఆ ఊరి గ్రామ ప్రజలు దసరా ఉత్సవాలలో భాగంగా జంబి కొట్టడానికి వెళ్లడానికి దారి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు దసరా లోపు ఆ పనులను పూర్తి చేయాలని ఒక లక్ష 50 వేల రూపాయల ప్రొసీడింగ్ గ్రామస్తులకు అందజేశారు. దీంతో ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకున్న జువ్వాడి నర్సింగరావు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోరింగం రాజు, వైస్ ఛైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి తరి రామానుజన్, బండి రాజేష్, వేములకుర్తి గ్రామ విడిసి ఛైర్మన్ ఎడిపల్లి గంగారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## కొత్తపల్లిని గ్రామ పంచాయతీగా మార్చాలి

సారంగాపూర్,ప్రభాతవార్త :



మండలంలోని రేచపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న లచ్చానాయక్ తండా గ్రామ పంచాయతీలో కొత్తపల్లి ఆమ్లెట్ గ్రామం ఉన్నది.శనివారం గ్రామ సభ,ఉండడంతో కొత్తపల్లి నూతన గ్రామ పంచాయతీగా మార్చాలి అని కొత్తపల్లికి చెందిన సుమారు 100 మంది కలిసి గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహశీల్దార్ లాస్యకు వినతిపత్రం అందజేశారు.అంతకుముందు ఉమ్మడి రేచపల్లి గ్రామంలో నుంచి లచ్చానాయక్ తండా విడిపోయి ప్రత్యేక గ్రామ పంచాయతీగా మారింది.అందులో కొత్తపల్లి వెళ్లింది.అక్కడి ప్రజలు కొత్తపల్లి నూతన్ గ్రామ పంచాయతీగా మార్చాలి అని కోరుతున్నారు నాయకులు.ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహుకరణ

ధర్మపురి,ప్రభాతవార్త :



తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపయోగపడేలా ఏదైనా వితరణ చేయాలని భావించిన సదరు కుటుంబ సభ్యులు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే సౌండ్ సిస్టాన్ని శనివారం బహుకరించారు.ధర్మపురికి చెందిన గొల్లపల్లి వెంకటలక్ష్మి అంజయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.50 వేలతో డిజె సౌండ్ సిస్టమ్‌ను కొనుగోలు చేసి పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుకరించారు.ఈ సందర్భంగా సౌండ్ సిస్టం దాతలైన గొల్లపల్లి రాఖీ,డా.గొల్లపల్లి గణేష్,సిద్ధిష్‌లను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సంగనబట్ల దినేష్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెండ్యాల మహేంధర్,లయన్స్ క్లబ్ బాధ్యుడు డా.ఇందారపు రామకృష్ణ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

పెగడపల్లి– ప్రభాతవార్త :

మండలంలోని దేవికొండ గ్రామానికి చెందిన రైతు తాడూరి భూమయ్య(60) అనే రైతు తన కంది చేనులో వద్ద ఈ నెల 11 న విద్యుత్ షాక్‌కు గురై హస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. కంది చేనులో ఆడవి పందులు రాకుండా రాత్రి వేళ విద్యుత్ తీగలు ఆమర్చి, మరుసటి రోజు ఉదయ కాలం వాటిని తీసి వేసేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలవ్వటంతో భూమయ్యను మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరళించగా చికిత్స పొందూతూ శనివారం మృతి చెందాడని, మృతుని కూమారుడు మహేష్ పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు ఎస్ఐ తెలిపారు.

# ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం గంజాయి ధ్వంసం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తూ గంజాయిని డిస్పోజల్ చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా సుమారు రూ. 25 లక్షల విలువ గల 106.6 కిలోల గంజాయి దహనం చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన 43 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 106.6 కిలోలను, ఎన్‌డిపిఎస్ చట్టం 43 ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తూ దహనం చేయడం జరిగిందని దహనం చేసిన గంజాయి విలువ సుమారు 25 లక్షలు రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్‌గా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కమిటీ సభ్యులుగా అదనపు ఎస్పీ భీమ్‌రావు, ఎస్బీ డిఎస్పీ రవీంద్రకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్ ఉండడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ యాక్ట్‌లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయబడిన 43 కేసుల్లో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని తెలిపారు. అక్రమార్జనలో భాగంగా గంజాయిసాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురిచేస్తూ మత్తులోకి దించుకుతున్నారన్నారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలను రవాణా చేసిన అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీంరావు, డిఎస్పీలు రవీంధ్రకుమార్, రఘుచందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, సిఐలు రామ్ నర్సింహారెడ్డి, రవి, కృష్ణారెడ్డి, సురేష్‌బాబు, ఆర్ఐ కిరణ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన మాజీ ఎంపిటిసి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల తహశీల్దార్ బదిలీపై వెళ్లగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వరందన్‌ను లక్ష్మిపూర్ మాజీ ఎంపిటిసి గోవిందుల లావణ్యజలపతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన గీతాజ్ఞాన యజ్ఞం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

గత ఐదు రోజులుగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ గుడిలో సిరిసిల్ల చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ యాజ్ఞనంద స్వామివారిచే భగీవద్గీత రెండవ అధ్యాయం కర్మ యోగంపై ప్రవచనాలు ముగిశాయి. తంగళ్ళపల్లి మార్కండేయ దేవాలయ కమిటీ, శ్రీ గాయత్రి ఆశ్రమ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీరామాలయం మిత్ర కమిటీ వారిచే ప్రతి రోజూ భజనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల పారిశుద్ధ్య కార్మికులు తగిన శ్రద్ధ వహించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.




ఆరోగ్యం పట్ల పారిశుద్ధ్య కార్మికులు తగిన శ్రద్ధ వహించాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యా లయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను, శానిటరీ ఇన్‌స్పెక్టర్లను శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు విధుల పట్ల అవసరమైనటువంటి బూట్లు, చేతి గ్లౌజులు, ఆ ప్రాన్స్, రాత్రిపూట విధులు నిర్వహించే వారికి టార్చిలైట్లు సైతం ఇవ్వడం జరిగిందని, అందజేసిన వస్తువులను విధుల్లో ప్రతీ ఒక్కరూ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, టిపిఎస్ వినయ్, జూనియర్ అసిస్టెంట్లు ఆరెపల్లి సురేందర్, దేవానంది రమాకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాంమోహన్ రెడ్డి, పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులున్నారు.

## నేడు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధూళికట్ట సర్వసభ్య సమావేశం సింగిల్విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహిస్తున్నట్లు సీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరవుతారని సింగిల్విండో డైరెక్టర్లు సహకార సంఘం పరిధిలోని రైతులు హాజరుకావాలని కోరారు.

## భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడుచుకోవాలి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భగత్‌సింగ్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ వీక్లిబజార్‌లో భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్‌సింగ్ యువసేన ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతిలక్ష్మణ్, మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్‌లు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు నాయకులు, భగత్‌సిగ్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 17 గ్రామాల ఓటర్ల తుది జాబితా ప్రదర్శన

### ఎంపిడీఓ ఎండీ ఖాజా మోయినుద్దీన్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాల ఓటర్ల తుది జాబితాను శనివారం రోజున మండల పరిషత్ కార్యాలయం లోని నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని ఎంపిడీఓ ఎండీ ఖాజా మోయినుద్దీన్ తెలిపారు. వీరు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, పంచాయితీ అధికారి ఆమోదించిన గ్రామపంచాయితీ వార్డుల వారి ఓటర్ల తుది జాబితాను ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయితీ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై పంచాయితీ కార్యదర్శులు ప్రదర్శించినట్లు వారు తెలిపారు. ఈ నెల సెప్టెంబర్ 13వ తేదీన ప్రదర్శించిన ఓటర్ల జాబితా పై ప్రజాప్రతినిధులు, పొలిటికల్ లీడర్లు, ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించిన అనంతరం తుది జాబితా తయారుచేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.

శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలి

## భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు నరేష్

పెగడపల్లి- ప్రభాతవార్త :



విద్యార్థులు శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ అన్నారు. మండలంలోని నామాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ మూఢనమ్మకాల నిర్మూలనపై శనివారంఅవగహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలి పెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యుల మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. భూత వైద్యులు మోసం చేసే కుట్రలను, సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాఉలు సులోచన, పంచాయతీ కార్యదర్శి రజని, కారోబార్ శ్రీనివాస్, నాయకులు సంతోష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## జూలపల్లి ఎంపీవో,కార్యదర్శి కి వినతి పత్రం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల గ్రామపంచాయతీ పరిధిలో 20 నుండి 25 వరకు స్థలాలలో ప్రజలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ స్థలాలలో గ్రామపంచాయతీ అధికారులు మోరం/చూరగాని పోయించి బతుకమ్మ ఆడే స్థలాలని చదును చేయించి ప్రతి బతుకమ్మ పాయింట్ వద్ద లైట్స్ వేయించగలరు. అదేవిధంగా హుస్సేన్ మియా వాగు వద్ద బతుకమ్మ(నిమజ్జనం)చేస్తారు. బస్టాండ్ నుండి వాగు వరకు రోడ్డుకి రెండు వైపులా మోరం పోయించగలరు. ముఖ్యంగా వాగులోకి దిగే ప్రాంతంలో వర్షం కారణంగా (కయ్య కోసింది) రోడ్డు చెడిపోయింది. ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చేయగలరని ఎంపీవో అనిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖాజా ముజిబోద్దిన్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి రాజిరెడ్డి, మల్లెత్తుల కనుకయ్య, ముహమ్మద్ అంకూస్, పొలాగాని సతీష్, మేర శ్రీనివాస్, దీకొండ రమేష్, అందే శివ ప్రసాద్, బద్దం మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న(5) గురు మహిళలను స్థానిక తహసీల్దార్ వకీల్ శనివారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వకీల్ మాట్లాడుతూ అక్రమంగా మండల పరిధిలో గుడుంబా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు, వైస్ చైర్మన్, డైరెక్టర్‌లు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులను మహేందర్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, డైరెక్టర్‌లు పొన్నాల పరశురాము, ఆరెపల్లి బాలు, కల్లెపల్లి తిరుపతి రెడ్డి, ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంగు కొండయ్య తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల తుంగూర్ గ్రామానికి చెందిన యువకులు అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసి అండగా నిలబడ్డారు. వివరాల్లోకి వెళితే తుంగూర్ గ్రామానికి చెందిన యశోధ వెంకటేష్ తీవ్ర అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారిది కటిక నిరుపేద కుటుంబమని తెలుసుకున్న యువకులంతా కలిసి గ్రామంలో ఒక యువసేన లాగా ఏర్పడి వారంతా కలిసి గతంలో ఒక మంచి సామాజిక కార్యక్రమం కోసం సేకరించిన దాతల డబ్బుల నుండి నిరుపేద కుటుంబానికి కొంత ఆర్థికసాయం అందజేయాలని నిర్ణయించుకొని వారికి 5000 రూపాయలు ఆర్థిక సాయంతో పాటు దంపతులు కటికరెడ్డి శరత్ యాదవ్, సునీత, ఉయ్యాల రాజశేఖర్ కలిసి 50 కెజిల బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. సామాజిక సేవలో పాలుపంచుకుంటున్న తుంగూర్ గ్రామ యువసేన మిత్రులను యువకులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తుంగూర్ గ్రామ యువసేన అధ్యక్షులు యువకులు మ్యాడ శ్రీనివాస్‌పటేల్, ఆడేపు వినయ్, శరత్ యాదవ్, మ్యాడ మధుకర్, మహేంధర్, ఆడెపు మహేష్, ఆడేపు అంజి, ఆడెపు జగదీష్, యశోధ రమేష్, ఉయ్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### -- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

చేనేత కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం లిమిటెడ్ వారి 91వ సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



ఇటీవల త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా విడుదల చేసిన 25 లక్షల బకాయిలు ఉత్తర్వులను వారికి అందజేశారు. వారు మాట్లాడుతూ.... సమాజంలో రైతన్నలకు, నేతన్నలకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఆ రోజుల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేనేత రంగానికి చేయూతను అందించారని పేర్కొన్నారు. కరెంటు సబ్సిడీ ఇవ్వడంతో పాటు చేనేత కార్మికులకు అంత్యోదయ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా నేతన్నలకు సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 90 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రారంభం చేసి అందులోని 60 సీట్లలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు ఎంపిక కబడ్డారని తెలిపారు. మహిళా సంఘ గ్రూపులలోని 63 లక్షలు సభ్యులకు సుమారు 8 కోట్ల పై చిలుకు మీటర్ల వస్త్రాన్ని ఒక్కొక్కరికి 2 చీర చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. చేనేత సహకార సంఘాన్ని బలోపేతాన్ని చేయడంలో సంఘ సభ్యులు ఏ నిర్ణయం తీసుకున్న అండగా ఉంటానని పేర్కొన్నారు. త్వరలోనే యారన్ డిపో ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ సాగర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల పారిశుద్ధ్య కార్మికులు తగు శ్రద్ధ వహించాలి

### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త వహించాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో వావిలాల పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... ప్రతినిత్యం కార్మికులు వివిధ రకాలైన డ్రైనేజీ పనులు చేస్తూ ఉంటారని, కార్మికులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు వహిస్తూ పనులు చేయాలని, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్మికుల పైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. అలాంటి కార్మికులు చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా జాగ్రత్తగా జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. అనంతరం హుజురాబాద్ లో పనిచేస్తున్న డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ బత్తుల బబిత మాట్లాడుతూ... హెచ్ఐవి, ఎయిడ్స్ పైన ప్రతి ఒక్కరు అవగాహన ను కలిగి ఉండాలని, ఎయిడ్స్ వ్యాధీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆమె తెలిపారు. అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ కు సంబంధించిన కరపత్రాన్ని పంపిణీ చేశారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పైన సందేహాలు ఉన్నట్లయితే 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి కనుక్కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు వైద్య శిబిరాన్ని పరిశీలించి కార్మికులకు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు ఫర్హానుద్దీన్, చందన, మేనేజర్ రాజిరెడ్డి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, జమ్మికుంట హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, దిడ్డి నరేందర్, సూపర్‌వైజర్లు రత్నకుమారి, అరుణ, ఏఎన్ఎంలు మంజుల, వనజ, రాధ, మహేష్ తో పాటు పాల్గొన్నారు.



## పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

వేములవాడ పట్టణంలో కట్టా రాజయ్య ఫంక్షన్ హాల్ నందు జిల్లా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా ప్రభుత్వ విప్ చిన్నారులతో సరదాగా గడిపారు. అనంతరం పిల్లలకి అన్నప్రసాన చేసి గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు.



# మదనం పోచమ్మ ప్రహరీ గోడకు శంఖుస్థాపన

### -- ఓదెల మల్లన్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా

### -- ఎమ్మెల్యే విజ్జన్న

*ఓదెల, ప్రభాత వార్త:*

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయం సమీపంలోని మదనం పోచమ్మ దేవాలయం చుట్టూ దాతల సహాయంతో నిర్మిస్తున్న ప్రహరీ గోడకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు శంఖుస్థాపన చేశారు. మదనం పోచమ్మ ఆలయానికి ముందుగా వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణ రావుకు ప్రధాన అర్చకులు, ధర్మకర్తలు, చైర్మన్, ఆలయ సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలు కప్పి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాతలకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయ అభివృద్ధి కోసం సిఎం రేవంత్ రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్ళి వారి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ ఇంటి కులదైవం కూడా మల్లిఖార్జున స్వామి వారే అని ఎమ్మెల్యే తెలిపారు. ఓదెల నుంచి పెగడపల్లి అలాగే ఓదెల రైల్వే స్టేషన్ నుండి ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం మీదుగా రూ. 16 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపించామని, త్వరలోనే ఉత్తర్వులు వెలువడుతాయని అన్నారు. ఆలయం చుట్టూ డబుల్ రోడ్డు నిర్మించి సెంట్రల్ లైట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఆలయ ఈవో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య, స్థానిక మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, ఆలయ కమిటి ధర్మకర్తలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కమలాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

### -- ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీస రాజమల్లయ్య మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందిపై వేధింపులు, అకృత్యాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ తక్షణమే సస్పెండ్ చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ సమావేశం ఏర్పరుచుకోని ప్రతిక ప్రకటన ద్వారా ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. రాజమల్లయ్య మొదటి నుండి వివాదస్పదుడే, మహిళలు, ఎస్‌సి, ఎస్‌టిలు అంటే చులకనగా మాట్లాడి అవమానిస్తారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో అనేక ఆరోపణలతో విచారణ పెండింగ్ లో ఉన్నాయని, గూడురు, మహ ముత్తారం, కాటారం పాఠశాలల్లో కూడా చాలా మంది ఉపాధ్యాయులను వేధించాడని అన్నారు. అయిన అధికారులు సస్పెండ్ చేయకుండా కొమ్ముకాస్తున్నారని, రాజమల్లయ్యను ఎందుకు సస్పెండ్ చేయడం లేదు...? మహిళా ఉపాధ్యాయులను, ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీస రాజమల్లయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల ప్రకారంగా జూనియర్ అసిస్టెంట్ ఉన్న చోట వారితో మాత్రమే వేసవి సెలవులలో పనిచేయించుకోని సంపాదిత సెలవులు ఇవ్వవలసిందిగా అందుకు విరుద్ధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమలాపూర్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శారదకు కాకుండా మరో ఉపాధ్యాయుడికి కేటాయించి ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘించారని తెలిపారు. ప్రతి నెల పాఠశాల ఉపాధ్యాయులకు సంబంధించిన వేతనాల బిల్లులు చేయడం, ఆ బిల్లును ట్రెజరీ కార్యాలయంలో సబ్మిట్ చేయడం జూనియర్ అసిస్టెంట్ ప్రధానవిధి. కాని అట్టి పనిని ఆమె యొక్క అనుమతి తీసుకోకుండానే ఆమె యొక్క విధులకు ఆటంకం కలిగిస్తూ వేరే పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుడి వద్ద వేతనాల బిల్స్ రాజమల్లయ్య చేయించడంతో పాటుగా ఈ బిల్లును హన్మకొండలోని ట్రెజరీ కార్యాలయంలో సమర్పించడం కోసం రాజమల్లయ్య ఓటిల పేరుతో బలాదూర్ గా రోజుల తరబడి తిరుగుతుంటే అధికారులు చోద్యం చూడడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నువ్వు ఈ పనిచేయలేవు, నీకు ఈ పని అప్పగించడం ఏం చేసుకుంటావో చేసుకో ఎవ్వరికి చెప్పుకుంటావో చెప్పుకో అని పౌరుషంగా మాట్లాడమే కాకుండా పనులు చేయించుకోవడానికి ఇంటికి రావాలని ద్వంద్వ అర్థాలు వచ్చే మాట్లాడుతున్న రాజమల్లయ్య పై ఉమెన్ అట్రాసిటి కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. నియామకం నాటి నుండి ఏ పాఠశాలలో పనిచేసిన మీస రాజమల్లయ్య వివాదస్పదుడే. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు ఓ మహిళా ఉపాధ్యాయురాలిని వేధించాడని, మహ ముత్తారంలో ఒక ఎస్‌టి మహిళా పిఈటిని వేధిస్తే ఆమె అధికారులు ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ కు ఫిర్యాదు కూడా చేసిందని, కాటారంలో పనిచేసిన కాలంలో కూడా ఒక మహిళా ఉపాధ్యాయురాలిని వేధించాడని, కమలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా పరిధీలోని మహిళా ఉపాధ్యాయులను వేధించిన సందర్భాలు ఉన్నాయని, తాజాగా కమలాపూర్ బాలుర హైస్కూల్ జూనియర్ అసిస్టెంట్ శారద ఈ విధంగా ఎక్కడ పనిచేసిన మహిళలను టార్గెట్ చేసి వేధిస్తున్నాడని, ఈ విషయమై యూనియన్ పక్షాన ఇప్పటికే ఆర్‌జెడి వరంగల్ కి అనేక ఫిర్యాదులు చేశామని, అధికారులు విచారణకు ఆదేశించారు. ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ కూడా ఆర్‌జెడి వరంగల్ ని, భూపాలపల్లి కలెక్టర్ ని, డిఈఓ ని విచారణ జరుపమని ఆదేశించింది. ఓ ఉపాధ్యాయుడిని వేధించిన కేసులో హ్యూమన్ రైట్స్ కమీషన్ కూడా మీస రాజమల్లయ్య పై విచారణ జరిపాలని ఆదేశించింది. 6 సంవత్సరాలుగా విచారణ జరుపకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారో ఆర్‌జెడి వరంగల్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ జాప్యం వల్ల సమస్యలు పునరావృతం అవుతున్నాయి. రాజమల్లయ్యను వెంటనే సస్పెండ్ చేయకపోతే తాము ఆర్‌జెడి కార్యాలయం ముందు ధర్నా చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా ఆర్‌జెడి స్పందించి రాజమల్లయ్య పై ఉమెన్ అట్రాసిటి కేసు నమోదుకు ఆదేశించడంతో పాటుగా సస్పెండ్ చేసి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏరుకొండ నరసంహ స్వామి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బిక్షపతి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, తెలంగాణ టీచర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.